స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 సంచిక 163 *** హైదరాబాద్ శనివారం 23-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

బ్రిటిష్ ఉత్తరబోర్నియోపై ఫిలిప్పీన్స్ క్లెయిం

మనిలా, జూన్ 22

బ్రిటిష్ ఉత్తరబోర్నియోపై తన సార్వభౌమాధికారాన్ని యాజమాన్యాన్ని స్థిరపరచడానికి తాను నిర్ణయించుకొన్నట్లు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు డియోస్డాడో మాకాపగల్ నేడు ప్రకటించాడు. బ్రిటిష్ వలసప్రాంతం ఉత్తరబోర్నియోపై ఫిలిప్పీన్స్ క్లెయింను నిరోధిస్తామని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకడు లండన్‌లో వ్యాఖ్యానించాడు.

లావోస్ మిశ్రమ ప్రభుత్వస్థాపనకు ప్రతిష్టంభన

వియన్‌టైన్, జూన్ 22

లావోస్‌లో ప్రిన్స్‌సౌవన్నఫామా ప్రధానిగా ఏర్పడాల్సిన మిశ్రమ ప్రభుత్వానికి అడిలోనే కొన్ని ఆటంకాలేర్పడినవి. వాటి పరిష్కారానికి గతరాత్రి రాకుమారత్రయం చర్చలు జరుపుకొని ఒక ఒప్పందానికి వచ్చింది. అయితే ఆ ఒప్పందం వెల్లడించరాదని నేడు లావోస్ ప్రస్తుత ప్రధాని ప్రిన్స్‌బోనోం తన మంత్రివర్గ సమావేశానంతరం ప్రకటించాడు. రాత్రి ఒప్పందం ప్రకారం మిశ్రమమంత్రివర్గం ఆమోదపు అధికారాన్ని రాజుకు ఇచ్చేందుకై నేషనల్ అసెంబ్లీ సమావేశాన్ని బోనోం ఏర్పరచాల్సిఉంది గాని అతడలాచేయలేదు.

5 కోట్ల పన్నులతో 1.75 కోట్ల మిగులు బడ్జెట్ ప్రతిపాదన

భూమిశిస్తు పెంపు, వాణిజ్య పంటలపై ప్రత్యేకపన్ను రద్దు, అమ్మకంపన్ను వసూళ్ల హెచ్చింపు

ప్రజలు మోయలేని భారానికి ప్రచారం

రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదిస్తూ ఆర్థికమంత్రి కావించిన ప్రసంగంపై ప్రతిపక్షాల వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 22

రాష్ట్రశాసనసభల్లోను నేడు ప్రతిపాదించబడినబడ్జెట్ పై ప్రతిపక్షాలనాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా పక్ష నాయకుడు శ్రీ పుచ్చల్ల సుందరయ్య యీబడ్జెట్ ప్రతిపాదనలవల్ల ప్రజల జీవనపరిస్థితులు బాగు పడేఅవకాశం కనిపించడంలేదన్నారు. అదనపు సామాజిక ప్రయోజనాలకన్న యెక్కువ పన్నులు విధించ బడ్డాయని ఆయన పేర్కొన్నారు.

యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఎక్కువ పన్నులు, ఋణాలు, జకాయల వసూళ్ళు మున్నగువాటి ద్వారా లభించే 17 కోట్లరూపాయలు యీయేడు ప్రజలనుండి బాగా వుకునుక రాష్ట్ర ఆర్థికఇబ్బందులు కొంతతొలగుతాయని మూడో ప్రణాళిక మిగిలిన వాగ్దేశ్యలో విధించాల్సిఉన్న 45 కోట్ల పన్నుల్లో భూమిశిస్తు రెట్టింపుచేయడం వాంఛ అనీ ఇందువల్ల రయితుల ఉత్సాహం ఉండదని అన్నారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మొదటి 16 పేజీలవరకూ క్రింద పేటి డైరీవలె ఉందని మిగిలిన పేజీలన్నీ పేద రయితుల నెత్తిపై సమ్మెట పెట్టతో నిండి ఉందని వ్యాఖ్యానించారు.

స్వతంత్ర శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య పన్నులప్రతిపాదనలను ప్రచారము చేయడానికి తక్కగా తయారయిన ప్రచారకర పత్రంవలె ఉందని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని వర్ణించారు. మరోస్వతంత్ర శాసన సభ్యుడు వందేమాతరం రామచంద్రరావు బడ్జెట్‌లోని పన్నుల ప్రతిపాదనలు సామాన్య మానవుడు కుప్పకూలడానికి అఖరు దెబ్బవంటిదని యీ పన్నులతో నిరోధింపజాలని వరిణామాల వలయం తయారు కాగలదని అన్నారు.

రువాండా ఉరుండీల స్వాతంత్ర్యం

బెల్జియం సైన్యాలు వెళ్లిపోవాలని శ్రీ ఝూ వాదన

న్యూయార్క్, జూన్ 22

సమితి ధర్మకర్తృత్వ కమిటీలో సమితిలోని భారతస్థిరప్రతినిధి పి-ఎస్. ఝూ మాట్లాడుతూ రువాండా, ఉరుండీలు స్వాతంత్ర్యం పొందగానే అక్కడినుండి వీలయినంత త్వరగా బెల్జియం సైన్యాలు వెళ్ళిపోవాలని కోరాడు-

శాంతి భద్రతల రక్షణకయి సైన్యాన్ని రువాండా ఉరుండీలో ఉంచాలని చాలా చెప్పబడిందని బెల్జియం సైన్యాలే వానికి దిక్కయినట్టు వర్తించబడిందని శ్రీ ఝూ తెలిపారు-

ఈ దేశాలు స్వాతంత్ర్యమును పొందితే వానికి విదేశీ సైన్యాలు అవసరము ఉండవని అవి విదేశీయుల ప్రాబల్యమునుండి పూర్తిగా విముక్తి [illegible]

ఇండియాకు జెట్ సూపర్‌సానిక్ ఫైటర్ విమానాల సప్లయి

పాశ్చాత్యదేశాల ప్రతిపాదనపై పాకిస్తాన్ ఆతురత: సాండిస్ మౌనం

రావల్పిండి, జూన్ 22

భారతదేశానికి పాశ్చాత్యరాజ్యాల నుండి జెట్ సూపర్‌సానిక్ ఫైటర్ విమానాల్ని సప్లయి చేయడానికి తలపెట్టిన ప్రతిపాదనను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం తనను అడిగిందని ఇలా అడుగుతుందని తాను ముందే హెచ్చరించానని బ్రిటిష్ కామన్వెల్త్ మంత్రి డంకన్ సాండిస్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నాడు.

నిన్న సాండిస్ - అయూబ్ ఖాన్‌ల మధ్య చర్చలు జరిగాయి ఈ సున్నితమైన వ్యవహారంలో ఢిల్లీలో జానేమీ ప్రకటన చేయనప్పుడు ఇక్కడ చేయడము భావ్యం కాదని సాండిస్ అన్నాడు.

రెండు రోజుల క్రితం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చిన సాండిస్ బరోపా ఉమ్మడి మార్కెటు సమస్యను పాకిస్తాన్ అధికారులతో చర్చించాడు.

లోకసభలో గోవా ప్రతినిధులు

రాష్ట్రపతిచే ఇరువురినామినేషన్

న్యూఢిల్లీ, జూన్ 22

గోవా, డామన్, డయ్యూ (కేంద్ర పాలిత ప్రాంతాలు) లకై లోకసభలో ప్రాతినిధ్యం నిమిత్తం కేటాయించబడిన రెండు స్థానాలకు రాష్ట్రపతి డా. పుండలీక్ గైటాండేను డా. అంటోనియో కొలాకోను నామినేట్ చేశారు.

ఏర్‌ఫ్రాన్స్ విమానం కూలి 113 గురి మృతి

ప్యారిస్, జూన్ 22

ఫ్రెంచి నెస్టిండీస్‌లో యీ వేళ గాడెలూప్‌దీవిపై 65 ఫ్రాన్స్ 707 బోయింగ్ జెట్ విమానం కూలిపోయింది. ఈ విమానంలో 102 గురు ప్రయాణీకులు, 11 మంది వైమానికులు ఉన్నారు.

ప్రాణనష్టం వివరాలు అందలేదు గాని బ్రతికిన వారెవరూ ఉండరనే భావింపబడుతున్నది. శాంటామేరియా నుండి బయలుదేరిన ఈ విమానం పాయింట్ పిటర్ వద్ద దిగబోతుండగా అప్పుడు వీస్తున్న తుఫాను గాలివల్ల ప్రమాదానికి గురైనట్లు తెలుపబడుతున్నది.

ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ విమానాన్ని ఎన్నోసార్లు నడిపిన పైలట్ ఆండ్రి వెజూర్ యీ విమానాన్ని నడుపుతున్నాడు

అమెరికాతీర్మానానికి వ్యతిరేకంగా రష్యా తీర్మానం

భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్య

న్యూయార్క్, జూన్ 22

భద్రతా మండలిపాత తీర్మానాల అంశాలను జ్ఞప్తికి తెస్తూ ఇండో పాకిస్తాన్ చర్చలను కోరే తీర్మానాన్ని కాశ్మీర్ విషయంలో అమెరికా ఇంగ్లండులు ప్రతిపాదిస్తే రష్యా, రుమేనియాలు వ్యతిరేక తీర్మానాన్ని ప్రతిపాదించగలవని లాబీలలో పొక్కు రేకు తేయబడింది. మొత్తం సమస్య అంతా మునుపటి పరిస్థితినిబట్టి కాదనిరష్యా తీర్మానంలో వివరించ బడగలదట

నిజామాబాద్ మున్సిపల్ కౌన్సిల్

వివిధ కమిటీల ఎన్నిక

(మనవిలేఖరి)

నిజామాబాద్, జూన్ 22

నిజామాబాద్ మునిసిపల్ సమావేశం యీనెల 20న అధ్యక్షుడు శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షతన జరిగి దిగువ కమిటీలకు ఎన్నికలు జరిగాయి:

ఆర్థిక కమిటీ: ఎస్.ఎస్. రెడ్డి, కమరుద్దీన్, ఎం-రాంజీ, కొండావిశ్వనాథం, పోచెట్టి; లాకమిటీ: రాజగణేశన్, జి లింగం, గజానంద శర్మ, జమాల్ రహమాన్, డి.ఎన్.వీరయ్య; పారిశుద్ధ్య వ్యవహారాల కమిటీ: జనార్దనరెడ్డి, కె.నరసిమ్లు, సాల్వాయి గంగారాం, జమాల్ రహిమాన్, మురళీధరశర్మ; నిర్మాణాల కమిటీ: ఎ. చిన్నయ్య, మురళీధరఅటల్, ఎం. రాంజీ.

మునిసిపల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా శాంతి భద్రతలపోషణకై పోలీసు బందోబస్తుకూడా జరిగింది.

కండక్టర్ ఆత్మహత్య

కరీంనగర్ బస్‌డిపోకు సంబంధించిన ఒక ఆర్. టి.సి. కండక్టరు రెండు రోజులక్రితం రైలుక్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు- తతడు సస్పెన్షన్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది.

భారత దేశంలో బొగ్గు పరిశ్రమ

1962 మార్చి నెల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 22

దేశంలో 1962 మార్చి నెలలో 949 బొగ్గుగనులు పని చేస్తున్నాయనీ, వాటిలో రోజుకు సగటున పనిచేస్తున్న కార్మికులసంఖ్య 412888అనీ గనుల ప్రధాన ఇన్‌స్పెక్టరు ప్రకటించారు- అంతకు ముందునెలలో 648 బొగ్గు గనులు పని చేస్తున్నాయి. వాటిలో రోజుకు సగటున పనిచేసిన కార్మికుల సంఖ్య 420,014.

సమీక్షాకాలంలో పనిలోనికిరాని కార్మికుల శాతం 18.84 అంతకు ముందునెలలో అది 12.71 శాతం. దేశంమొత్తంమీద కార్మికులు వారానికి మొత్తం మీద రోజుకూలంలో 28.68 రూపాయల సంపాదించారు. ఖురియా బొగ్గుగనులలో కార్మికులు వారానికి రు 28-91 లూ రాణీగంజి బొగ్గుగనులలో కార్మికులు రు. 28.69 లూ ఆర్జించారు.

ప్రజలనుండి పది కోట్లు ఋణ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ఆర్థిక మంత్రి వివరణ

హైదరాబాదు, జూన్ 22

నేడు శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కొత్త పన్నులవల్ల రాగల 5 కోట్ల అదనపు ఆదాయాన్ని లెక్కకు తీసుకొని 1962-63సంవత్సరానికయి 1.75కోట్ల మిగులు బడ్జెటును ప్రతిపాదించారు. శాసన మండలిలో బడ్జెటును రివెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రతిపాదించారు.

వర్తమాన సంవత్సరానికయి అంచనా వేయబడిన ఆదాయము రు. 115.47 కోట్లు వ్యయము రు. 118.72కోట్లు.

ఆర్థిక మంత్రి ప్రతిపాదించబడే కొత్త పన్నులేవో తెలుపలేదు- భూమిశిస్తు పెంచబడుతుందని, అమ్మకము పన్ను పునర్‌వ్యవస్థీకరించబడుతుందని, ఆంధ్రాతెలంగాణాప్రాంతాలలో మోటారు శకటాల పన్ను ఒకే విధముగా చేయబడుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు-

ఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రీసెర్చి డైరెక్టరు డాక్టరు పి- ఎస్- లోకనాథన్ ఆంధ్రప్రదేశులో అమ్మకము పన్ను చట్ట నిర్వహణ గూర్చి విచారించి వ్యాపారానికి అధికముగా దెబ్బతగులకుండా ఈ పన్నుకు ఆదాయాన్ని ఇప్పటి స్థాయిలో అభివృద్ధిపరచుటకు తగు సలహా ఇవ్వ అంగీకరించారని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

భూమిశిస్తు ప్రాతిపదిక రేటును ప్రభుత్వము పెంచనున్నది కాని వ్యవసాయ వాణిజ్య పంటలపై ప్రత్యేక పన్ను మరియు సర్‌చార్జిలాంటి పన్నుల తొలగించగలదని రాష్ట్ర ప్రభుత్వము ఈ సంవత్సరపు ప్రణాళిక వ్యయము రు-50కోట్లలో తనవాటా రు-17కోట్ల శక్తి చేయడానికి రు-10 కోట్ల ఋణాన్ని సేకరించగలదని కొత్త పన్నులవల్ల రు-5 కోట్లు రెవెన్యూ, ఎక్సైజు, అమ్మకము పన్ను తగ్గింపు అప్పుల జకాయిల వసూళ్ళవల్ల రు-2 కోట్లు సమకూర్చగలదని వీరు వివరించారు. వివిధ అప్పుల చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం రు- 14.90 కోట్ల సమకూర్చిన తర్వాత శాశ్వత ప్రజా ఋణానికయి రు-30.21 కోట్లు చేర్చబడుతాయి అనగా 1963 మార్చి 31వరకు రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు చెల్లింపవలసిన అప్పు రు-274-30 ఉంటుంది-

గత సంవత్సరము ప్రణాళిక వ్యయానికయి రాబడి రు.7 కోట్లు తగ్గింది- అందువల్ల రు-7-15 కోట్ల మైనస్ క్యాష్ బ్యాలెన్సుతో ఈ సంవత్సరపు ప్రభుత్వ ఖాతా ప్రారంభమైంది- ఈ సంవత్సరము రు-8-31 మైనస్ క్యాష్‌బ్యాలెన్సుతో ముగియవచ్చును-

1961-62 సంవత్సరానికయి సవరింపబడిన ఆదాయపు అంచనాలు రు 87.54 కోట్లు కాగా అంచనాలు 85 18కోట్లు ఆదాయము పెరగడానికి కారణము మూడవపైనాన్స్ కమిషను తీర్పు వల్లఅదనముగావచ్చిన ఆదాయము కొత్త పన్నులు భూమిశిస్తు ఎక్సైజు పన్నుల రాబడి పెరుగడము అని మంత్రి తెలిపారు.

మూడవ పైనాన్స్ కమిషన్ అవార్డువల్ల 1962-63 రాబడి అంచనాలు రు. 6.5 కోట్ల వరకు పెరగవచ్చునని దీనిలో రు 60లక్షలు రోడ్ల బాగుచేయడానికి మిగతా మొత్తంలో సగం ఉద్యోగుల వేతనాల సవరింపువల్ల అయ్యే అదనపు ఖర్చుక్రింద పోగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఇంకా మిగిలిఉండేది పెరిగిన ఇతరఖర్చులకు ఋణాల చెల్లింపునకు పోతుంది. అంతేగాని అందుండి అభివృద్ధి కార్యక్రమాలకై ఏమీమిగలదు. రాష్ట్రంలో కొన్ని ప్రదేశములందు వాతావరణ స్థితిగతులు సరిగాలేక వ్యవసాయోత్పత్తులు దెబ్బతినడం మినహా రాష్ట్ర ఆర్థికస్థితి సాముదాయకంగా బాగానే ఉన్నదన్నారు ఆర్థిక మంత్రి. ఐతే ఈకాలంలో దాదాపు అన్ని పరిశ్రమల ఉత్పత్తులు పెరిగాయి.

ఉభయ శాసన సభల్లోను బడ్జెటు ప్రవేశపెట్టబడిన తర్వాత సమావేశాలు జూన్ 25 వ తేదీ ఉదయానికి వాయిదా వడ్డాయి.

రాష్ట్రార్థిక పరిస్థితి మూడో ప్రణాళిక బాధ్యతలు పథకాలను దృష్టిలో ఉంచుకొనే యీబడ్జెట్ తయారుచేయబడినట్లు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. గత మార్చిలో నాల్గు నెలల కాలానికి కాల్పనిక బడ్జెటును ప్రతిపాదించినప్పుడే ఆర్థిక మంత్రి మూడో ప్రణాళిక మిగిలిన వాగ్దేశ్యలో 45 కోట్ల మేరకు పన్నులు విధించాల్సి ఉంటుందని ప్రకటన చేసి ఉన్నారు. 8.5కోట్ల మూడో ప్రణాళికావ్యయంనిమిత్తం 105కోటురాష్ట్రం భరించగలదు. ఈ 105 కోట్లలో ఋణాలు ఇతర మిగుళ్ళు 60 కోట్లు ఉంటాయి. పోగా మిగిలిన 45 కోట్లు పన్నుల ద్వారా వసూలు కావాలి.

బడ్జెటులోని కొన్ని విశేషాలు:

నాగార్జున సాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు, తుంగభద్ర ఎగువ కాలువ, పట్టణగ్రామ నీటి సప్లయి పథకాలు మున్నగువాటికి ఎక్కువ ధనం సమకూర్చేందుకు 55 కోట్లు కేటాయించబడిందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఆర్థికపరిస్థితి దృష్ట్యా ప్రభుత్వోద్యోగులకు ఇప్పటికన్నా ఎక్కువ వసతులు చేయజాలమని కూడా అయన స్పష్టపరిచారు. ఈయే డాది శాకపోయినా తరువాత వైనా నిల్చింది వేతనాల విషయం ప్రభుత్వం పరిశీలించవచ్చునని ఆయన సూచించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుల వ్యయానికి బదులు 10 కోట్లు ఖర్చుచేశామని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి మిషన్ ఆమోదం లభించడంలో జాప్యం వల్ల అనేక పథకాల వల్ల ఇబ్బందులేర్పడి విద్యుచ్ఛక్తి కొరతకు కారణమైనదని ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. రామగుండం ధర్మల్ విస్తరణ పథకం, కొత్తగూడెం ధర్మల్ పథకాలు 1965-66లో ఉత్పత్తిదాయకం కాగలవని గుల్జారీలాల్ కమిషన్ నివేదిక నిమిత్తం శ్రీశైలం ప్రాజెక్టు పనిని నిలిపివేయబడిందనీ కూడా ఆర్థిక మంత్రి తెలిపారు.

జులై 4 న నెహ్రూ కాశ్మీర్‌రాక

శ్రీనగర్, జూన్ 22

ప్రధాని శ్రీ నెహ్రూ జులై నాలుగవ తేదీన శ్రీనగర్ వస్తారు. ఆయన కాశ్మీర్ లోయలో వారం రోజులుంటారు. గత మే నెలలోనే శ్రీ నెహ్రూ కాశ్మీర్ వచ్చి 12 రోజులు విశ్రాంతి తీసుకొన్నారు.

ముదుసలుల పెన్షన్ స్కీలు

హైదరాబాద్, జూన్ 22

ఎవరూ దిక్కులేని 70 ఏండ్లు లేక అంతకు మించిన వయసుగల ముదుసలులకు ప్రభుత్వం పెన్షన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టింది ఇప్పుడు ఈ వయఃపరిమితి 65 సంవత్సరాలకు తగ్గించ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. 1961 నవంబర్ లో ప్రవేశపెట్టబడిన ఈ పథకం క్రింద రు. 15 నుండి 25 వరకు నెలసరి పెన్షన్‌లు ముదుసలుల జీవితాంతంవరకు ఇవ్వబడగలవు ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ఈ వయఃపరిమితి 65 ఏండ్లకు తగ్గించబడగలదని తెలిపారు-

బేరియం లవణాల కర్మాగారం నిర్మాణం

కొత్తగూడెంలో పని ప్రారంభం

కొత్తగూడెం, జూన్ 22

కోటిరూపాయల ఖర్చుతో కొత్తగూడెంలో పర్పాటుకామన్న బేరియం లవణాల కర్మాగార భవనాల నిర్మాణం ప్రారంభమైందని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. జాలసుబ్రహ్మణ్యం నేడు తెలిపారు.

మెసర్స్ గానసేదం కర్మి వారు ఈ భవనాల్ని 5 నెలల్లో నిర్మిస్తారట. ఈ ఏడాది ఆఖరుకు కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఆయన తెలిపారు. 30 ఎకరాల భూమిలో యీ నిర్మాణాలు సాగుతున్నాయి. నీరు, విద్యుత్తు, రైల్వే సైడింగులు అన్నీ ఏర్పాటయ్యాయి.

ఇప్పుడు దేశానికి అవసరమైన బేరియం లవణాల్ని రూ. 65,00000 ఖర్చుతో దిగుమతి చేసుకొంటున్నాం. ఈ కర్మాగారంలో ఏటా దేశానికి సరిపడే 8 వేల టన్నుల బేరియం లవణాలు ఉత్పత్తిఅవుతాయి.

పారిశ్రామిక ఇంజనీరింగ్‌లో జాతీయ శిక్షణ సంస్థ

న్యూఢిల్లీ, జూన్ 22

పారిశ్రామిక ఇంజనీరింగులో శిక్షణకై ఏర్పడిన జాతీయ సంస్థకోసం 88 ఎకరాల భూమి సేకరించారు. ఈ సంస్థ మేనేజిమెంటు బోర్డు గవర్నర్లబోర్డు ఏర్పాటు చేశారు- ఈ సంస్థ కాలుకు భవనాలకు, ఇతర పరికరాలకుగాను రూ. 44 లక్షలు ఖర్చుకాగలదనీ, పునరావృత్తవ్యయం రూ-7 46 లక్షల వరకు ఉండగలదనీ అంచనా- భవనాలకు, పరికరాలకూ అయ్యే ఖర్చులో రూ-42 57 లక్షల మొత్తమున్నూ, అవృత్త వ్యయంలో 50 శాతమున్నూ కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది- పునరావృత్త వ్యయంలో మిగతా 50 శాతం ఈ సంస్థ శిక్షణార్థులవద్ద నుంచి వసూలుచేసిన రుసుము నుంచి భరిస్తుంది-

యునైటెడ్ నేషన్ల ప్రత్యేక నిధి నుంచి కూడా ఈ సంస్థకు సుమారు రూ-29లక్షల విలువమేరకు సహాయం అందుతుంది-

ఈ విషయాలు లోక్ సభలో కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయున్ కబీర్ ఒక ప్రశ్నకు సమాధానముగా తెలియచేశారు-

"ఫ్రెండ్‌షిప్7" మందసం

బొంబాయిలో ప్రదర్శనం

బొంబాయి, జూన్ 22

అమెరికన్ వ్యోమగామి జాన్ గ్లెన్ చరిత్రాత్మకంగా భూ ప్రదక్షిణ చేసిన అసలుఅంతరిక్షమందసం "ఫ్రెండ్‌షిప్7" ఈనెల 28, 24, 25, 26 తేదీలలో బొంబాయిలోనిబ్రాబర్న్‌స్టేడియంలో ప్రదర్శించ బడుతుంది. ఇండియాలో బొంబాయిలో మాత్రమే ఇది చూపబడుతుంది.

మూడో ప్రణాళికలో కోత ఉండబోదు

ఇబ్బందుల పేరుతో ప్రగతిని నిరోధించ జాలమని శ్రీ గుల్జారీలాల్ నందా స్పష్టీకరణ

లోకసభ సెషన్ వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 22

ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ మూడో ప్రణాళిక ఖర్చు పథకాల్ని తగ్గించేది లేదని నేడు లోకసభలో ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా స్పష్టంచేశారు. మన ప్రణాళిక కేమీ ప్రమాదం లేదనీ దానిప్రగతి రక్షింపబడగలదనీ ఆయన అన్నారు.

లోకసభ సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడింది.

మూడో ప్రణాళిక ఆర్థిక వనరులను గురించిన సందిగ్ధ పరిస్థితుల వల్ల దాని అమలుపట్ల సందేహాలేర్పడుతున్నాయంటూ పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ నందా మన ప్రణాళిక కెట్టి ధోకాలేదన్నారు. ఈ ప్రతిపాదన మీద చర్చ లోకసభ యీసారి సమావేశమైనప్పుడు కొనసాగుతుంది.

రెండో ప్రణాళికలో సాధించిన విజయాలేమాత్రం మన అవసరాలకు సరిపోలేదని పాతపారబాట్లు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గుణ పాఠము గ్రహిస్తున్నదని శ్రీ నందా అంగీకరించారు. ప్రణాళికలో లేని పథకాలపై ఖర్చు అక్కరలేదని ముఖ్యమంత్రులకు విదితంచేశామన్నారు దేశార్థికస్థోమత సాధనకు ప్రతిపక్షాల బాధ్యత గురుతరమని దేశంలో ఆర్థిక క్రమశిక్షణ అవసరం కాబట్టి పన్నుల ఎగవేతఉద్యమాన్ని ఎవరైనా ప్రోత్సహిస్తే తగు చర్యలు తీసుకోవాల్సి రాగలదనీ శ్రీ గుల్జారీలాల్ నందాఅన్నారు. తక్కువ లక్ష్యాలుంచుకొని వాటినే సాధించామని చెప్పుకోడం ఇష్టం లేదనీ పదేళ్ళ క్రితంకన్న అన్నివిధాలా ఇబ్బడిముబ్బడిగా ప్రగతిఉందనీ ప్రణాళికలేకుంటే యీ పరిమిత ప్రగతికూడా సాధ్యం కాదనీ శ్రీ నందా అన్నారు.

చైనా - ఇండియా సరిహద్దులు

లోకసభ బడ్జెట్ సమావేశం తుది దినమైన నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ఎక్కువ భాగం చైనా - ఇండియా సరిహద్దు వ్యవహారానికే వినియోగమైంది సరిహద్దు చర్చలకు ప్రాతిపదికగా ఢిల్లీలోనివారప్రాంతం మండి ఉభయసేనల ఉప సంహరణ ప్రతిపాదనను నేడుతిరిగి శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు. నేపాల్‌పై దురాక్రమణ ఇండియాపై దురాక్రమణే అవుతుందని కూడా శ్రీ నెహ్రూస్పష్టపరిచిభూటాన్. సిక్కింలపట్ల ఇండియా బాధ్యతల్ని కూడా తెలిపారు. చైనా నుండి తక్షణం ఆక్షేపణ పత్రాలు రావడాన్నిబట్టి చైనా ఏదో కొంత వెనుకాడుతున్నట్లు తోస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. నేపాల్‌లో చైనా కొత్త దురాక్రమణ ఏమీ లేదనికూడా శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఆస్తి సంక్రమించిన తరువాత యేస్త్రీ గాని రెండేళ్ళ లోపల దాన్ని మరొకరి పేరిట మార్చితే చెల్లదన్న ప్రతిపాదనతో ప్రైవేటు సభ్యుడు తెచ్చిన హిందూ వారసత్వ చట్ట సవరణ బిల్లును సభ్యుల అభిప్రాయాలకై పంపడానికి నేడు లోకసభ ఆమోదించింది. అస్పృశ్యతా నిరోధ చట్టంలోని లోపాల తొలగింపుపై ఒక సభ్యుడు తెచ్చిన బిల్లు చర్చ నేడు ముగియకుండానేసమావేశంకాలనిర్ణయంలేకుండా వాయిదాపడింది.

లోకసభ తొలిబడ్జెట్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు ప్రతిపాదింపబడిన 15 బిల్లుల్లో 8 బిల్లులు ఆమోదింపబడ్డాయి.

ఈ మందసాన్ని పెద్ద గ్లోబ్‌మాస్టర్ విమానంలో 28 వ తేదీ శనివారము వాడు మధ్యాహ్నము 2-30 నిమిషాలకు కరాచీనుండి శాంతాక్రజ్ విమానాశ్రయానికి తీసుకువస్తారు. బొంబాయి నుండి కొలంబోకు తీసుకు వెడతారు.

ప్రతిభకల విద్యార్థులకు తోడ్పాటు

హైదరాబాదు, జూన్ 22

ప్రతిభగల బాలబాలికల ఉన్నత విద్యకై రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పడే బాధ్యతను తీసుకుంటుంది. అలే ఇట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వెనకటి ఆదాయం రు 800కు మించి ఉండరాదు. ఈ విద్యార్థులు ప్రీ యూనివర్సిటీ మరియు ఇతర సమానశోధ్యులలో డిస్టింక్షన్‌లో ప్యాసయి ఉండాలి.

ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో బడ్జెటును ప్రతిపాదిస్తూ ఈ అంశాన్ని తెలిపారు.

కర్నూలు ఆనకట్ట నిర్మాణం

అంతర్జాతీయ న్యాయచట్టానికి విరుద్ధంగా పాకిస్తాన్ చర్య

న్యూఢిల్లీ, జూన్ 22

పాకిస్తాన్‌లోని కర్నూలు ప్రాజెక్టు ఫలితంగా భారతదేశానికి చెందిన ప్రాంతంముందు పెచ్చరికలేకుండానే మునిగి పోయినదనీ మునిగిపోయే ప్రాంతం సరిహద్దుల నిర్ణయం పూర్తికాకుండానే నష్ట పరిహారం విషయంలో భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోకుండానే యిది జరిగిందనీ న్యూఢిల్లీలోని అధికార వర్గాలవారు తెలియచేస్తున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వ ఇంధనం, విద్యుచ్ఛక్తి, నదీజల సంపదల మంత్రి కొంతకాలం క్రిందట పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మునిగిపోయే భారతదేశ ప్రాంతానికి యిచ్చే నష్ట పరిహారపు ఒప్పందాన్ని గౌరవించడం విషయములో పాకిస్తాన్ కన్ను ఏమీలేదని చెప్పడానికి ప్రయత్నించాడనీ కూడ ఈవర్గాలు తెలియచేశారు- ఈ ఆనకట్ట పూర్తి ఎత్తుకు నిర్మిస్తేగాని అట్టి సమాదము లేదని పాకిస్తాన్ మంత్రి అనుకోడం వాస్తవానికి విరుద్ధమనీ, అస్సాం జిల్లాలోని మైదాన్ ప్రాంతం అందువల్ల మునిగిపోతే తప్పదనీ, ఈ విషయము పై పాకిస్తాన్ మౌనం వహించడమే అందుకు నిదర్శనమనికూడా తెలియచేశారు పాకిస్తాన్ ప్రభుత్వం తనకు కానైతే కొన్నాళ్ళక్రిందట పాకిస్తాన్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాన్ని త్రోసి రాజనడం అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి విరుద్ధమని అ ప్రతినిధి తెలియచేశారు-

డెహ్రాడూన్ భారత సైనిక కళాశాల

హైద్రాబాద్‌లో ఆగస్టు 13, 14 తేదీలందు పరీక్షలు

హైద్రాబాదు, జూన్ 22

డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ భారత సైనిక కళాశాలలో బాలుర ప్రవేశానికి హైదరాబాద్‌లో ఆగస్టు 13, 14 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిచే పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్ష లిఖిత పూర్వకంగాను, మౌఖికంగాను వుంటుంది- నిర్ణీత ఫారములలో దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్‌లో నివసించే అభ్యర్థుల తలిదండ్రులు సంరక్షకుల నుంచి కమిషన్ కార్యదర్శికి జూలై 14వ తేదీలోపల అన్ని సర్టిఫికెట్లతో చేరాలి- ఈ కళాశాలలో ప్రవేశించగోరే అభ్యర్థుల వయసు 1962 జనవరి నాటికి 11 సంవత్సరాలకు తగ్గకుండా 12 సంవత్సరాలు నిండకుండా వుండాలి- వయోపరిమితి సడలించబడదు- పెద్యూలు కులాలు పెద్యూలు జాతుల అభ్యర్థులకు ఈ కళాశాలలో మామూలుగా సంవత్సరానికి వెల్లించుకునే రూ 1500 లకు బదులు రూ 750 లను మాత్రమే వెల్లించుకుంటారు-

దరఖాస్తు ఫారాలు శిక్షణకోర్సుకు సంబంధించిన ఇతర వివరాలు మాదిరి ప్రశ్నా పత్రాలు మొదలైన వాటిని సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జాంబాగ్, హైదరాబాదు-దక్కన్ నుంచి పొందవచ్చు.

నల్లగొండ జిల్లాలో ప్లాన్ ఇన్‌ఫర్మేషన్ ఫోరం

పంచవర్ష ప్రణాళికల ప్రచారం కొరకు

నల్లగొండ, జూన్ 22

నల్లగొండ జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఈ నెల 19 న జరిగిన అధికారుల అనధికారుల సమావేశంలో జిల్లా స్థాయిలో ప్లాన్ ఇన్‌ఫర్మేషన్ ఫోరం నెలకొల్పబడినది. సమావేశానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహిస్తూ పంచవర్ష ప్రణాళికల ప్రాముఖ్యము గురించి ప్రజలలో విశేషప్రచారం జరుగవలసి అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ ప్రణాళిక ప్రచారానికి దోహదంచేయు ప్లాన్ ఇన్‌ఫర్మేషన్ ఫోరం ఏర్పాటు చేయ నిశ్చయించామన్నారు.

ప్లాన్ ఇన్‌ఫర్మేషన్ ఫోరం కార్యవర్గానికి యీ క్రింది వారు నియమితులైనారు:

అధ్యక్షులు శ్రీజి.ఎస్.రెడ్డి (జిల్లా పరిషత్తు చైర్మన్), ఉపాధ్యక్షులు శ్రీ కె. చిన వెంకటేశ్వరరావు, కార్యదర్శి, జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి సభ్యులు శ్రీయుతులు టి.వెంకట నారాయణ (నల్లగొండ మున్సిపల్ చైర్మన్) పి. సోమసుందరం (జిల్లా విద్యాధికారి) కె. పెద వెంకట్రావు (అధ్యాపకులు) ఎ. వాసుదేవరావు ఎం. ఎల్. ఏ. జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ పి.వి. నరసింహారెడ్డి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

దివాన్ దేవిడి వద్ద

రేపే ఉ॥ 10-00 గం॥

గొప్ప వేలం అమ్మకం

పెద్దమొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ జంక్ షీట్లు, ఐరన్ కమ్ములు, గర్డర్లు అనేక రకముల నిర్మాణపు సామాగ్రి, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు అనేక విధములైన గృహాలంకరణ వస్తువులు.

నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులు గూడ

* మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
* పాలాద్ రాళ్లు (కలరైనవి మరియు నునుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్స్
* రంగుల భస్మములు

5-2-997 నిజాంపాహిరోడ్, హైదరాబాద్.

శుభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి రా 8-34 తదనంతరం రా 6-2 ఉ శే వ 6-4 వరకు రా వ 2-8 మొ॥ 8-38 వరకు (శాలివాహన శకము: 2-4-1884) 28-6-1962 శనివారము

"అలఘుమతిని యజ్ఞార్థంబులుగాఁ బశువులను ధాన్యములఁ గల్పించెన్ జలజభవుం డదిగాకయుఁ దలకొని యజ్ఞంబు లతడు దాఁ జేయడొకో".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 జూన్ 1962

శనివారము

మైసూరు విశ్వవిద్యాలయ నిర్ణయము

—0—

ఈమధ్య పత్రికలలో ప్రకటితమైన ఒక వార్త ప్రకారము ఉపకార వేతనాలనిచ్చునపుడు విద్యార్థుల ప్రతిభను మాత్రమే దృష్టిలో నుంచుకొనవలెననియు యితర విషయాలకు ప్రాధాన్యత నీయరాదనియు మైసూరు విశ్వ విద్యాలయము నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఇటువంటి నిర్ణయమును గావించినందులకు మైసూరు విశ్వవిద్యాలయమును అభినందించ వలసియున్నది. ఈ నిర్ణయానికి కారణభూతములైన పరిస్థితులు దేశములో సర్వత్ర వ్యాపించియున్న సంగతి అందరికిని తెలిసిన సత్యము. కులతత్వము, మతతత్వము, ప్రాంతీయ తత్వము, విచ్చలవిడిగా చెలరేగి విజృంభించి సమాజములో విద్వేషము వ్యాపింప జేయుచున్నవి. ఇటువంటి సంకుచిత తత్వాలు విజృంభించుట వలన అనేక విషమ సమస్యలు ఉత్పన్నమగుచున్నవి. జాతీయ సమైక్యతకు, దేశాభివృద్ధికి యీ విధమయిన సంకుచిత దురభిమానాలు ప్రతిబంధకము లగుచున్నవి.

కులము, మతము, ప్రాంతము విజ్ఞాన రంగములో ప్రతిభకు అర్హస్థానము లభించుటకు ప్రతిబంధకము లగుట సంతాప కరమైన సంగతి. కొన్ని సందర్భాలలో మనదేశమునందలి రాష్ట్ర ప్రభుత్వాలు యీ విధమైన దురభిమానమును ప్రోత్సహించి అందువలన స్వార్థప్రయోజనాలను సాధించుకొనుచున్న నిదర్శనాలు కలవని దేశములో కొంత అసంతృప్తి వ్యాపించి యున్నది. మైసూరు రాష్ట్రములో ఈ విధమైన సంకుచిత తత్వాలు చాల యెక్కువగా నున్నట్లు తెలియుచున్నది. కళాశాలలలో ప్రవేశానికి అనుసరించు నియమావళులలోను, ప్రభుత్వోద్యోగాల కొరకు అనుసరించు నిబంధనలలోను ఈ సత్యము స్పష్టముగా కన్పించుచున్నది. మైసూరు రాష్ట్రములో వెనుకబడిన తనమును నిర్వచించు నిబంధనలు మిక్కిలి విపరీతముగాను, శోచనీయముగాను ఉన్నవని తెలియుచున్నది. ఏ రెండు మూడు వర్గాలలో తప్ప కడమ వర్గాలన్నియును ధనము ఉండినప్పటికిని, వలుకుబడి ఉండినప్పటికిని, సమస్త సౌకర్యాలు ఉండినప్పటికిని వెనుకబడినవిగా భావించబడుచున్నట్లు తెలియుచున్నది. అనగా రాజకీయ ప్రయోజనాలు యీ నిబంధనలకు ప్రాతిపదికలుగా నున్నవని ఊహించుటకు అవకాశము ఏర్పడుచున్నది. ఇటువంటి వాతావరణములో మైసూరు విశ్వవిద్యాలయము ధైర్యముతో, దూరదృష్టితో దేశాభివృద్ధిని కాంక్షించి యీ నిర్ణయమును గావించుట ప్రశంసనీయము.

సంకుచిత దురభిమానాల విజృంభణలవలన ప్రతిభను అణగద్రొక్కుట జరుగుచున్నదను అసంతృప్తి దేశములో వ్యాపించియున్నది. దేశానికి ప్రతిభ, సమర్థత కలిగిన యింజనీయర్లు, వైద్యులు, శాస్త్రజ్ఞులు, విద్వాంసులు, మేధావులు అవసరమైయున్నారు. కాని కళాశాలలలో ప్రవేశానికి, ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశానికి అనుసరించు నియమావళులలో, సంకుచిత తత్వాలు చెలరేగుటవలన సరియైన వారు ముందుకు రాలేకపోవుట జరుగుచున్నది. ఈ సంగతులను గమనించినప్పుడు ప్రతిభకు ప్రాధాన్యము నీయవలసిన ఆవశ్యకత స్పష్టమగుచున్నది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయములో సరియైన పద్ధతులను అవలంబించుటకు కావలసిన చర్యలను తీసుకొనవలసి యుండును. మైసూరు విశ్వవిద్యాలయము సకాలములో సరియైనదారిని చూపించినదని చెప్పవచ్చును.

వెనుకబడిన తనమునకు బీదరికమే ప్రధాన ప్రాతిపదికగా వలసి యుండును. ఆర్థికముగా వెనుకబడినవారు యే మతానికి, యే ప్రాంతానికి, యే కులానికి చెందినప్పటికిని ప్రభుత్వ సహాయానికి అర్హులని గుర్తించవలసి యుండును. మన దేశములో యీమధ్యన ఈ అభిప్రాయములు కొద్దికొద్దిగా వ్యాప్తి జెందుట గమనించ దగిన విశేషము. విద్యా సదుపాయములను గల్పించుట కొరకును, ఉపకార వేతనముల నిచ్చుట కొరకును విద్యార్థుల తలిదండ్రుల ఆదాయములనే ప్రధాన ప్రమాణములుగా తీసికొన వలెనని యీ మధ్య మహారాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించినది. పాఠశాలలలోని ప్రవేశ పత్రములు మొదలగు వానిమీద కులాల ప్రసక్తి యుండరాదని కేరళ ప్రభుత్వము నిర్ణయించినది. విద్యారంగములోను ప్రభుత్వోద్యోగాల విషయములోను, ఆర్థికమయిన వెనుకబడిన తనమునే ముఖ్య ప్రమాణముగా తీసికొనవలెనని మద్రాసు ప్రభుత్వము ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. అందుచేత సత్వర భవిష్యత్తులో మనదేశమునందు ఆర్థికముగా చితికిపోయిన వారు యేకులానికి, యే మతానికి చెందినప్పటికిని తగుసహాయము పొందగలుగుటకు అవకాశములు లభించ గలవనియు, ప్రతిభను గుర్తించుటకు వేదతనము, కులము, ప్రాంతము, మతము ప్రతిబంధకములు కాని వాతావరణము యేర్పడ గలదనియు ఆశించుచున్నాము. సామ్యవాద సరళి సమాజ స్థాపనకు యిదియే ముఖ్యప్రాతిపదిక యని నిస్సందేహముగా చెప్పవచ్చును.

హైద్రాబాద్‌లో చేపల అమ్మకం

హైద్రాబాద్, జూన్ 22

జులై, ఆగస్టు నెలలు చేపలు పట్టడానికి తగిన సమయము కానందున

విశాఖపట్నంలో జిల్లా సమాచార కేంద్రానికి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 14 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

కాశ్మీర్ సమస్యపై యు.ఎస్, పాక్ అనుకూల ధోరణులు

తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు భద్రతామండలి సమావేశం నేటికి వాయిదా

న్యూయార్కు, జూన్ 22

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై యునైటెడ్ స్టేట్సు ఏదో ఒక రూపంలో ప్లబిసైటు జరుగాలన్న వాదనకు అనుకూలముగా తీర్మానాన్ని ప్రతిపాదింపచేయరున్నదని ఐర్లాండ్ ఈతీర్మాన ప్రతిపాదనకు కలసిరాకపోతే స్వయంగానే అందుకు ఉద్యమింపనున్నటుల అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నాయి.

పశ్చిమ రాజ్యాలు, కామన్‌వెల్త్ దేశాలు లాటిన్ అమెరికా దేశాల సహాయంతో యునైటెడ్ స్టేట్సు కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి సమావేశాన్ని మరో 24 గంటలకు వాయిదా వేయించగల్గింది. యు.ఎస్. ప్రతిపాదనకు అనుకూలముగా 7 ఓట్లు వచ్చాయి. సోవియట్ యూనియన్ రుమేనియాలు వ్యతిరేకించగా ఘానా ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు ఓటింగులో పాల్గొనలేదు.

భద్రతా మండలి సమావేశాన్ని శనివారానికి వాయిదావేయవలసినదిగా కోరేముందు యు.ఎస్. ప్రతినిధి ఫ్రాన్సిస్ ప్లిమ్‌ప్టన్ భారత రక్షణ మంత్రి కృష్ణమీనన్, తదితరులు, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంప్రదింపులు జరిపారని తెలుస్తున్నది. వీరిరువురి సంప్రదింపుల సంగతి వెల్లడికాలేదు. భద్రతా మండలిలో కొన్ని రాజ్యాల సాయముతో తాము తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సమావేశాన్ని రేపటికి వాయిదా వేయుటకు కోరుతున్నటుల తెలిపాడని కృష్ణమీనన్ ఈవిషయమై ముఖ్యంగా పాకిస్తాన్‌కు అనుకూలముగా యు.ఎస్. వ్యవహరిస్తుందటాన్ని గూర్చి భారత అభిప్రాయాన్ని తెలిపాడని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి.

అంతా కాశ్మీర్‌ను గూర్చి మాట్లాడిన తర్వాత ఇంకా ఈ సమావేశాన్ని రేపటివాయిదావేయించడం ఎందుకో తమకుఅర్థం కావడంలేదని కృష్ణమీనన్ భద్రతా మండలిలో మాట్లాడినప్పుడు అన్నాడు.

యునైటెడ్ స్టేట్సు ఒత్తిడిపై ఐర్లండు భద్రతా మండలిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అంగీకరించనదని యునైటెడ్ స్టేట్సు ఈ తీర్మానాన్ని భారతదేశానికి ఇబ్బందికరంగా రూపొందించినదని ఒకప్రముఖ వార్తా సంస్థ సూచిస్తున్నది.

యునైటెడ్ స్టేట్సు ఐర్లాండుకలసి ప్రతిపాదించే ఈ తీర్మానంలో కాశ్మీర్ వివాదంపై సమితి ఇంతకు క్రితంచేసిన రెండు తీర్మానాలను ప్రస్తావిస్తూ ఏవివాదాలకైనా సంప్రదింపులు మధ్యవర్తిత్వం న్యాయ తదితర పద్ధతులద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకొనవలెనన్న సమితి నిబంధనావళిలోని అంశాన్ని పేర్కొనగలదట ఐర్లాండ్ ఈ తీర్మానాన్ని యు.ఎస్. తో కలసి ప్రతిపాదించేది ఇంకా ధృవపడలేదు. రామన్న 24 గంటలలో పట్టి పరిణామాలు జరుగగలవో చూడవలసియున్నది. ఐర్లాండ్ ముందుకు రాకపోతే యునైటెడ్‌స్టేట్స్ ఈతీర్మానాన్ని స్వయంగా ప్రతిపాదించగలదట.

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో చేపల విక్రయం మత్స్యశాఖకు సాధ్యంకాదు జులై 1 వ తేదీనుంచి ఆగస్టు 31 వ తేదీవరకు బంజారాహిల్స్, నాంపల్లి, నర్సింగి, మలక్‌పేట, ఆసిఫ్‌నగర్ లలో తోపుడు బండ్లద్వారా చేపల అమ్మకం జరగదు. అయితే మత్స్యశాఖ అమ్మకం విభాగములో చేపల అమ్మకం కొనసాగుతుంది. చక్రాల బండ్లద్వారా హైద్రాబాదులో చేపల అమ్మకం సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి మామూలుగా సాగుతుంది

బిరుదులరాజ్యాంగబద్ధత

కేంద్రం తేల్చుకున్నదని లోకసభలో తెలివిడి

న్యూఢిల్లీ, జూన్ 22

పద్మవిభూషణ్ ప్రతి యేటా భారత రత్న, పద్మ భూషణ, పద్మశ్రీ మున్నగు బిరుదులివ్వవచ్చునా అవి రాజ్యాంగబద్ధమయినవేనా అని ప్రభుత్వము పరిశీలించి అవన్నీ రాజ్యాంగబద్ధమైనవేనని తేల్చినట్లు లోకసభలో హోంశాఖమంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ తెలిపారు.

మరోప్రశ్న కాయనే జవాబిస్తూ 1931 జనవరి నుండి 1932 ఏప్రిల్ వరకు 38 మంది వ్యాపారవిద్యోపాధ్యాయులు పత్తుకుపోయారని వారిలో నలుగురిని వారు చంపారని మరో 7 గురు తప్పించుకు వచ్చారని వివరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు

న్యూఢిల్లీ, జూన్ 22

లోకసభనుండి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులుగా శ్రీ రఘునాథసింగ్ (యు.పి.) శ్రీ బసప్ప (మైసూరు) లు ఎన్నికైనారు.

కార్యదర్శి పదవికి పోటీ చేసిన శ్రీ సోనేవానే ఓడిపోయారు. రాజ్యసభ సభ్యుడు శ్రీ ఆర్ ఎస్. వంజారీ ఏకగ్రీవంగా మరో కార్యదర్శిగా యీ పదవికే ఎన్నికైనారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఎన్నికలు నిన్న ఉదయం జరిగాయి. ప్రత్యర్థుల్ని ఓడించి శ్రీ కమలాపతి త్రిపాఠి ఖజాంచీగా గెలిచారు. మొత్తం 542 మందికి 416 గురు ఓటింగులో పాల్గొన్నారు-

రైలు లారీ ఢీకొని 7 గురి మృతి

లక్నో, జూన్ 22

బారౌని జంక్షన్ మరియు శాతీహార్ మెయిన్ సెక్షన్ మధ్య ఒక లెవల్ క్రాసింగ్‌మీద బాటుతుండగా 3 డౌన్ శాంతి ఎక్స్‌ప్రెస్ ఇటుకలతో నిండిన లారీ ఢీకొని ఆందుగల పదకొండు మందలో ఏడుగురు చనిపోయారు. మిగతా నలుగురు గాయపడినారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:-

గేయ, నాటకశాఖ క్రొత్త పథకాలు

న్యూఢిల్లీ, జూన్ 22

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖకు చెందిన గేయ, నాటకశాఖ తృతీయ ప్రణాళికాకాలములో రెండు కొత్తపథకాలను ప్రారంభిస్తుంది ఆ పథకాలివి: నాటక బృందాలచే నాటకప్రదర్శన, జానపద కళాకారుల బృందాలకు శిక్షణ

రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ, కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ రామనాథ్ పై విషయము తెలియచేశారు.

మొదటి పథకంక్రింద దేశంలో వివిధ ప్రాంతాలనుంచి 12 నాటక బృందాలను ఎంచుకుంటారు. గేయ, నాటకశాఖ ఆమోదంపొందిన నాటకాలను తృతీయ ప్రణాళికాకాలంలో నాటచే ప్రదర్శింపచేస్తారు. ఆ బృందాలు ఏడాదికి 100 ప్రదర్శనలివ్వాలి. ప్రతి బృందానికీ రంగస్థల సామగ్రులు కొనుటకు మొదట్లో రు.8,000 వరకూ గ్రాంటు యిస్తారు. ఆ తరువాత ప్రతి ప్రదర్శనకూ రు. 400 ల చొప్పున యిస్తారు. ఈ పథకంక్రింద మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో చెరొక బృందంతోనూ సంప్రదింపులు పూర్తయ్యాయి. అనతిత్వరలోనే పనిప్రారంభిస్తాయి.

రెండవ పథకంక్రింద, తృతీయ ప్రణాళికాకాలంలో ప్రచారం సాగించుటకు 40 జానపద నాటక బృందాలనూ, 40 జానపద గాయక బృందాలనూ తయారు చేస్తారు. ఇందుకుగాను ఉత్తర భారతదేశంనుంచి ఒకరిని, దక్షిణ భారతదేశంనుంచి ఒకరిని మొత్తం యిద్దరు ప్రొడ్యూసర్లను నియమిస్తారు. వీరినీ, జానపద కళాకారుల బృందాలనూ ఎంచుకునే కార్యక్రమం కొనసాగుతోంది. అంకూడా ఉపమంత్రి తన సమాధానంలో తెలియచేశారు.

హిందీ వార్తా ప్రసారములో ఇంగ్లీషు మాటలు

చిరకాల ప్రచారములోవుండి హిందీభాషలో భాగమైపోయిన ఇంగ్లీషు పదాలనూ, లేదా దేశమంతటా అర్థమయ్యేటటువంటి ఇంగ్లీషు పదాలనూ, హిందీలోకి తర్జుమా చేసిన పదాలు శ్రోతలకు సులభంగా అర్థంగాని సందర్భాలలోనూ ఇంగ్లీషు పదాలు ఆకాశవాణి హిందీ వార్తా ప్రసారాలలో ఉపయోగింపబడుతున్నాయి-

రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర సమాచార, రేడియో శాఖా మంత్రి డాక్టర్ బేజవాడ గోపాలరెడ్డి పై విషయం తెలియచేశారు.

శ్రోతలలో ఎక్కువమందికి వార్తా ప్రసారాలు అర్థమయ్యేటట్లు చూడడమే ప్రభుత్వోద్దేశమనికూడా ముక్తి అన్నారు.

ఆకాశవాణి ప్రసారాలలో వాడుతున్న హిందీభాషలో ప్రత్యేకమార్పులు చేయాలన్న తలంపులేదని అయితే, అవి ఎవరికోసం ఉద్దేశింపబడ్డాయో వారికి సులభగ్రాహ్యంగా వుండేటట్లు చూడాలని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన అన్నారు-

ఆకాశవాణి ఉర్దూ ప్రసారాలలోగానీ, యీ మంత్రిత్వశాఖ వెలువరిస్తున్న ఉర్దూ ప్రచురణలలోగానీ మార్పులు చేయతలపెట్టలేదనికూడా డాక్టర్ గోపాలరెడ్డి తెలియజేశారు

బాక్రా ఆనకట్ట — 1962 ఆఖరులోగా నిర్మాణం పరిపూర్తి

బాక్రా ఆనకట్ట ప్రధానభాగం, దానికి సంబంధించిన కొన్ని ఇతర ఉపనిర్మాణాలు పూర్తి అయ్యాయట. స్పిల్ వేవంతెనపిట్టగోడలు, రేడియల్ గేట్లు మొదలైన వాటి నిర్మాణం ఇంకా పూర్తికాలేదనీ వీటి నిర్మాణం 1962 సంవత్సరం ఆఖరులోగా పూర్తి కాగలదనీ లోకసభలో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. ఆలగేశన్ ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానము తెలియచేశారు.

హోటళ్ళ వర్గీకరణ సంఘం

మగ్గురు సభ్యుల సంఘ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 22

విదేశ యాత్రికులకు అంతర్జాతీయ మోదం పొందిన పద్ధతిలో ఆహార పానీయములకల్పించే హోటళ్ళను వర్గీకరించడానికి భారత ప్రభుత్వము మగ్గురు సభ్యులగల ఒక సంఘాన్ని నెలకొల్పారు ఈ సంఘం ఈ సంవత్సరం డిసెంబరు మధ్యలో తమ పనిని పూర్తి చేయగలదు. కేంద్ర యాత్రిక శాఖ డిప్యూటీ డైరెక్టరు జనరలు శ్రీ జి. ఆర్. కడపా ఈ సంఘం అధ్యక్షులు. ఇతర సభ్యులు: శ్రీ యల్.సి నిరూలా కార్యదర్శి, భారత హోటళ్ళు రెస్టారెంట్ల సమాఖ్య, ఢిల్లీ, కర్నల్ జి.పి. రాజా, కొడియార్ ప్యాలెస్, తిరువనంతపురం. ఈసంఘం ఆయా ప్రాంతాలలో పర్యటించినపుడు ప్రాంతీయ హోటళ్ళ సంఘం ప్రతినిధిని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిని సంఘంలోకి తీసుకుంటారు.

కార్మిక సంఘాల సమైక్యత

హైద్రాబాద్, జూన్ 22

గుంటూరుజిల్లా మంగళగిరిలోని బిటిఎస్ ఇండియా టుబాకోసంస్థ కార్మిక సంఘాన్ని ట్రేడ్ యూనియన్ చట్టంక్రింద సమైక్యత చేశారు. దానికి శ్రీ కె. రామయ్య, శ్రీ సి. హెచ్. నాగభూషణరావు వరుసగా అధ్యక్ష కార్యదర్శులు.

గుంటూరు కొత్తపేటలోగల మోతీలాల్ హరిప్రసాద్ అండ్ ఆయిల్ మిల్లు కార్మికుల సంఘాన్ని కూడా ట్రేడ్ యూనియన్‌ల చట్టంక్రింద రిజిస్టర్ చేశారు శ్రీ యస్.కె. హుస్సేన్, శ్రీ కె. రామప్రసాద్ గార్లు వరసగా అధ్యక్ష, కార్యదర్శులుగా వుంటారు.

విశాఖపట్నంజిల్లా యెలమంచిలిలోని బియ్యపు మరలు కార్మికసంఘాన్ని కూడా సమైక్యత చేశారు. ఈ సంఘానికి టి. పరశురాములు అధ్యక్షులు, శ్రీ పి. వెనుకుబాయుడు కార్యదర్శి.

కాంగ్రెసు అధ్యక్షుల శ్రీశైలం ప్రయాణం

కర్నూలు, జూన్ 22

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య యీ నెల 30 న శ్రీశైలం వెళ్ళారు. వాయిలెట్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య శ్రీ కె.వి. నరసప్ప (ఎం. ఎల్. ఎ.) వున్నారు. నందికొట్కూరు, ఆంధ్రారి పొడుగుపాడు గ్రామంలో శ్రీ సంజీవయ్యకు హృదయపూర్వకమైన స్వాగతాన్ని తెల్పినారు

శ్రీశైలంలో శ్రీ సంజీవయ్యకు దేవస్థానమువారు స్వాగతం తెల్పినారు. శ్రీశైల మల్లికార్జునస్వామిని దర్శించి తిరిగి కర్నూలు వచ్చారు శ్రీ సంజీవయ్య గౌరవార్థమై శ్రీ కె. ఇ. మాదన్న మిత్రులుకలసి గొప్పవిందు చేశారు. విందులో అధికారులు అనధికారులు పాల్గొన్నారు. (స్వ వి)

రు. 62 వేల గంజాయి పట్టుబడి

అలహాబాద్, జూన్ 22

దొంగచాటుగా చేరవేయబడుతున్న రు. 62 వేల విలువగల గంజాయిని అలహాబాద్ జంక్షన్‌లో నిన్న ఎయిర్ పోలీసు పట్టుకున్నారు. అనుమానాస్పద మణుగుల ఈ గంజాయి మూడు పెట్టెలలలో ప్యాక్ చేయబడి ఉన్నది. ఇది నేపాలీ గంజాయిట.

కేంద్రప్రభుత్వ హిందీ బోధనా పథకం

హైదరాబాదులో ప్రత్యేక ఉద్యోగి నియామకం

హైదరాబాద్, జూన్ 22

కేంద్ర ఎయిర్ కలెక్టరు శ్రీ ఆర్.సి. మెహ్రా దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన హిందీ బోధనా పథకం జాలూకు సర్వవిషయాలు చూచే అధికారుగా హైదరాబాదులో ఈనెల 1962 జూన్ 20 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగిన సమావేశంలో ఎంచుకోబడ్డారు.

పోర్టు ట్రస్టు సిబ్బంది

పని ఫలితాలనుబట్టి వేతనాలు

న్యూఢిల్లీ, జూన్ 22

బొంబాయిలో, మద్రాసు పోర్టు ట్రస్టులు, బొంబాయి రేవు కార్మికుల బోర్డులలో పనిచేసే కొన్ని తరగతుల ఉద్యోగులకు పని ఫలితాలనుబట్టి వేతనాలు ఇచ్చే విలువున్న దాలనే విషయం పరిశీలించే నిమిత్తం భారత ప్రభుత్వం [illegible] ఏర్పాటుకను తయారుచేసింది. ఈ నివేదికపై ఇక్కడ సంతకాలు జరిగాయి. దీన్ని ప్రభుత్వానికి అందచేస్తున్నారు.

శ్రీ ఎఫ్. జీజీభాయ్ ఈసంఘానికి అధ్యక్షులు.

మాజీ ఖైదీల సహాయ సంఘ సమావేశం

హైదరాబాద్, జూన్ 22

ఆంధ్రప్రదేశ్ మాజీఖైదీలసహాయ సంస్థ నిర్వాహక సభ్యుల సమావేశం యీనెల 30 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుంది.

పశ్చిమ ఇరియన్ సమస్యా పరిష్కారం

బంకర్‌దళలవారి కార్యక్రమాన్ని డచ్‌వారు అంగీకరించారని స్పష్టీకరణ

న్యూయార్క్, జూన్ 22

పశ్చిమ ఇరియన్ పరిపాలనాధికారాన్ని దళలవారీగా ఇండోనీషియనులు స్వాధీనము చేయడానికి నెదర్లాండ్స్ అంగీకరించినదని నేడు ప్రెసిడెంట్ సుకర్నోకు ఇచ్చిన కేబుల్‌లో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంటు తెలిపాడు.

పశ్చిమ ఇరియన్ స్వాతంత్ర్య సమస్యపై డచ్ వైఖరిని స్పష్టీకరించవలసినదిగా డాక్టర్ సుకర్నో కోరినందున ఉథాంట్ ఆతనికి ఇచ్చిన సమాధానములో తన ప్రతినిధి ఎల్స్‌వర్తు బంకర్ పశ్చిమఇరియన్ సమస్యా పరిష్కారానికి చేసిన ప్రతిపాదనను డచ్ ప్రభుత్వం అంగీకరించిందని స్పష్టం చేశారు.

ఈస్కీము అమలుయొక్క రెండవ సంవత్సరంలో పశ్చిమ ఇరియన్ పరిపాలన నిర్వహణ ఇండోనీషియాకు మార్చబడుతుంది. సమితి కార్యదర్శి మరియు సమితి సిబ్బంది సహకారముతో పశ్చిమ ఇరియన్ ప్రజల అభిప్రాయము తెలుసుకొనబడుతుంది. అనగా వారు వేరుగా ఉండదలచిందో ఇండోనీషియాలో చేరదలచిందో నిర్ణయము చేయబడుతుంది.

మద్రాసులో కాపీరైటు బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 22

డాక్టర్ ఆనంద కుమారస్వామి వ్రాసిన భారతీయకళ పరిచయం అనే గ్రంథం కాపీరైటు రిజిస్ట్రేషనుకు సంబంధించి ఏ. కుమారస్వామి కంపెనీ పెట్టుకొన్న అప్పీలు విచారణకు కాపీరైటుబోర్డు జూన్ 28 వ తేదీన మద్రాసులో సమావేశమవుతుంది.

ఈసమావేశం కార్యదర్శి కాలయభవనం రెండవ అంతస్తులోని కమిటీ గదిలో ఉదయం 11 గం. లకు ప్రారంభమవుతుంది ఈవిచారణ బహిరంగగా జరుగుతుంది. శ్రీ పి సత్యనారాయణరావు ఈ బోర్డు అధ్యక్షులు.

హెడ్ మాస్టర్ అకౌంటెంట్ పరీక్ష

హైద్రాబాద్, జూన్ 22

సెకండరీ, ట్రైనింగ్ పాఠశాలల హెడ్ మాస్టర్ల అకౌంటెంటు పరీక్ష 1962 జులై నెలలో జరుగుతుంది. "ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయం, హైదరాబాదు దక్కన్"కు దరఖాస్తులు జూన్ 30 వ తేదీ లోగా చేరాలి. రూపాయి పెనాల్టీకట్టి పంపే దరఖాస్తులను జులై 6 వ తేదీలోగా పంపాలి.

సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్ - కాజీపేట (వ. జి) ప్యాసెంజర్ డబ్బింగ్

టెండర్ నోటీస్

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే బొంబాయి దిగువ నుదాహరించిన పనులకు 18-7-1962 మధ్యాహ్నం 15-00 గం॥ అందునట్లు విడిగా సీల్డు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని వివరము	లక్షల ఘనపుటడుగులలో అంచనా పరిమాణం: ఎర్రవర్కు	త్రవ్వకం	తాపీపని	టెండరు ఫారము వెల	కాలము
	సమీపపు కట్టలత్రవ్వకము పని మరియు బ్రిడ్జిల నిర్మాణం.				రు.	రు.
(1)	మౌలాలి నుండి ఘట్‌కేశ్వర్.	5.80	1.18	1.60	10,000/-	2/-
(2)	ఘట్‌కేశ్వర్ నుండి బీబీనగర్.	2.80	0.67	1.07	6,900/-	2/-
(3)	భువనగిరి నుండి వంగపల్లి.	4.50	1.00	1.95	10,000/-	2/-
(4)	వంగపల్లి నుండి ఆలేరు.	2.75	1.60	1.95	10,000/-	2/-
(5)	ఆలేరు నుండి పెంబర్తి.	1.15	1.96	2.24	11,500/-	2/-
(6)	పెంబర్తి నుండి కాజీపేట.	1.25	0.58	0.88	5,600/-	2/-

టెండర్లు 18-7-62 సా॥ 15-15 గం॥ తెరవబడును. టెండరు ఫారములను మనియార్డరుద్వారా లేక నగదు చెల్లించి 12-7-1962 సా॥ 16-0 గం॥ వరకు చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, న్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ దాదాభాయ్ నౌరోజీరోడ్ బొంబాయి-1 కార్యాలయమునుండి పొందవచ్చును.

ఎంచుకొందుకు వీలుగా సాగనైన

వివిధ మోడలుల

నేషనల్ ఎకో

రేడియోలు

మోడలు ఎ-730: ఎసి/డిసి. 9 విధములుగా పనిచేసే 6 'సూపర్' వాల్వులు, 8 బ్యాండులు. క్యాబినెట్.
మోడలు యు-730: ఎసి/డిసి. 9 విధములుగా పనిచేసే 6 'సూపర్' వాల్వులు, 8 బ్యాండులు. క్యాబినెట్.

రు. 570.00

నేషనల్-ఎకో రేడియోల వివిధ మోడలులలో ఒకటి మీకు తప్పకుండా నచ్చుతుంది! నేషనల్-ఎకో రేడియో ఏదైనా శ్రేష్ఠమైనది, అద్భుతముగా పనిచేస్తుంది. అది గంటలకొద్దీ వినోద కార్యక్రమములను అందచేస్తుంది. దానిని ఏళ్లకొద్దీ పని అనుభవించగలరు.

నేషనల్-ఎకో రేడియోలు 10 అద్భుతమైన మోడలులలో లభ్యం. వాటి ధర రు. 125.00 లంచి. రు. 725.00 వరకు ఉంది.

అన్ని ధరలూ ఎక్సైజ్ డ్యూటీతో సహా; పన్నులు అవసరము



మోడలు బి-755: ఎసి/డిసి. 6 'సూపర్' వాల్వులు, 3 బ్యాండులు. క్యాబినెట్.
మోడలు యు-755: ఎసి/డిసి. 6 'సూపర్' వాల్వులు, 3 బ్యాండులు. క్యాబినెట్.

రు. 355.00



మోడలు బి-751: ఎసి/డిసి. 9 విధములుగా పనిచేసే 3 వాల్వులు, 4 బ్యాండులు.
మోడలు ఎ-744: ఎసి/డిసి. 9 విధములుగా పనిచేసే 6 'సూపర్' వాల్వులు, 4 బ్యాండులు. అందమైన క్యాబినెట్.

రు. 405.00



మోడలు యు-764: ఎసి/డిసి. 5 వాల్వులు, 3 బ్యాండులు. క్యాబినెట్.
మోడలు బి-764: బ్యాటరీ. 4 వాల్వులు, 3 బ్యాండులు.

రు. 265.00



మోడలు యు-750 (జనతా): ఎసి/డిసి. 3 వాల్వులు మరియు రెక్టిఫైయర్, 2 బ్యాండులు. ఓపెన్ బేస్, పార్టు బేస్. అందమైన క్యాబినెట్.

రు. 125.00

నేషనల్-ఎకో రేడియోలు శ్రేష్ఠమైనవి...అవి మాన్‌సూన్‌ప్రూఫ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . కాన్పూర్ . బెంగుళూరు . సికింద్రాబాద్

అమ్మకమునకు మరియు సర్వీసు చేయుటకు దేశమంతటా 600 మందికి పైగా అధికారమును పొందిన డీలర్లు ఉన్నారు

JWT-GAR-3470 (a)

విదేశాలకు సాంస్కృతిక ప్రతినిధి వర్గాలు

సభ్యుల ఎంచుకునే పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 22

విదేశాలకు పంపించే సాంస్కృతిక ప్రతినిధి వర్గాల సభ్యులను ఏ ప్రాతిపదికపై ఎంచుకోవడము జరుగుతున్నదో కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇలా వివరించారు.

ఇందు నిమిత్తము శాస్త్రపరిశోధన సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వశాఖ, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ, రేడియో సమాచారశాఖల నుంచి చెరి ఒక ప్రతినిధి, మూడు జాతీయ అకాడమీలనుంచి ముగ్గురు ప్రతినిధులు, మరో ముగ్గురు అనధికార సభ్యులతో కూడిన ఒక కేంద్ర సంఘం కళాకారుల జాబితా తయారుచేస్తుంది ఆయా సందర్భాలలో అవసరమైన అర్హతలనుబట్టి ప్రతినిధివర్గ సభ్యులను ఈజాబితానుంచి ఎంచుకోవడం జరుగుతుంది.

గత అయిదు సంవత్సరాలలోనూ సాంస్కృతిక ప్రతినిధి వర్గాలను విదేశాలకు పంపడానికిగాను ప్రభుత్వము రూ. 11,21,858లు ఖర్చు పెట్టింది. ఈ అయిదేండ్లలోనూ విదేశాలనుంచి భారత దేశము వచ్చిన ప్రతినిధి వర్గాలకుగాను రూ. 14,70,418లు ఖర్చు అయింది.

ఈజిప్టుకు భారతీయ పురావస్తు శాస్త్రజ్ఞుల బృందం

ప్రపంచ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ కోరికపై భారత ప్రభుత్వం భారతీయ పురావస్తు శాస్త్రజ్ఞుల బృందాన్ని ఈజిప్టులోని నూబియా కు పంపింది.

ఈ బృందము తిరిగివస్తూ అచ్చటి పురావస్తువులలో ప్రత్యేకమైన కొన్ని పాత్రలు కూజాలు పెట్టుకొనేస్థాండులు తీసుకుని వచ్చారు ఇవి దక్షిణభారత దేశములో కన్పించేవాటిని పోలి ఉన్నాయి. వీటిని గురించి మరికొంత పరిశోధన కృషి జరగవలసి ఉంది.

ఈ విషయాల రాజ్యసభలో కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీహుమాయూన్ కబీర్ ఒక ప్రశ్నకు సమాధానముగా తెలియజేశారు.

బ్యాంకు వివాదాలుపరిష్కరించే జాతీయ ట్రిబ్యునల్ తీర్పు

బ్యాంకు వివాదాలు పరిష్కరించే జాతీయ ట్రిబ్యునల్ తీర్పు ప్రభుత్వానికి అందిందనీ, దీన్ని అచ్చుకు పంపారనీ, ఇది 1962 జులై 10వ తేదీలోగా ప్రచురింపబడుతుందనీ రాజ్యసభలో కార్మిక, ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖలో స్టేటుమంత్రి శ్రీ షైనుఖ్ లాల్ హరీ ఒక ప్రశ్నకు సమాధానముగా తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకై వాడకంబార్ల సహకార సంఘాలు

వేతన నిర్ణాయక సంఘం, ఏర్పాటు సంఘేమ సమీక్షా సంఘం చేసిన సిఫార్సులను అనుసరించి నిత్యవాడకము సరుకులను సరసమైన ధరలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సరఫరాచెయ్యడానికి వాడకంబార్ల సహకార సంఘాలను నెలకొల్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాజ్యసభలో దేశీయ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి మిరగతమ్ చంద్రశేఖర్ ఒక ప్రశ్నకు లిఖిత సమాధానముగా తెలియజేశారు.

సారాయి దుకాణంపై మున్సిపల్ సభ్యుని దాడి

మహబూబునగరం, జూన్ 22

మహబూబునగర పట్టణములో ఈ మధ్య కొన్ని మాసముల నుండి సారాయి దుకాణములసంఖ్య అధికం గావటమువల్ల గుండా చర్యలు విపరీతమై ప్రజలు భయాందోళనకు కారణభూతము లగుచున్నవి. ఈ నెల 16 తేదీరాత్రి స్థానిక మున్సిపల్ సభ్యుడు ఒకరు శ్రీకాగి 28 సారాయి దుకాణంపై తనగుండాపార్టీతో దాడి నలువగా పోలీసువారు అరెస్టుగావించి జామీనుపై విడుదల గావించినట్లు తెలిసినది. దీనికి కారణము దేవురి గేరిలో బ్లాక్ మార్కెట్టు ద్వారా అమ్మబడుచున్న నాలుగు సారాయి దుకాణములను ఆపుదల చేయుటకై వచ్చిన ఒక సారాయి ముస్తాజరును ఈ పార్టీ వారు అవమానించిన కారణాన కొంత రభస పెరిగి దుకాణంపై దాడిజరిగి కొంత అల్లరి జరుగుటవల్ల పోలీసు అధికార్లు కొందరిని అరెస్టు చేసినారు. కమ్యూనిస్టుపార్టీ తరపున మున్సిపల్ సభ్యుడుగా ఎన్నికైన ఈతని బృంద మొదటి కార్యక్రమాలు కొనసాగించుచున్నది ఈతనితోపాటు స్థానిక కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు యగ్‌బాల్ కూడా అరెస్టు గావింపబడి జామీనుపై విడుదల గావించబడినాడు.

డా॥ ఆచంట లక్ష్మీపతి మృతికి సంతాప ప్రకటనలు

ఆయుర్వేద సంస్థలచే

వరంగల్, జూన్ 22

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల పాలకవర్గ సభ్యులు ఈనెల 11 వ శ్రీ ఆకారపు రాజా చెన్నవిశ్వేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై డా. ఆచంట లక్ష్మీపతి మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేశారు.

తెలంగాణా ఆయుర్వేద వైద్య మండలి వరంగల్ శాఖ ఆధ్వర్యాన ఈనెల 11 న యిక్కడ జరిగిన సమావేశానికి శ్రీ బండారు చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

సమావేశానికి అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కూచిభొట్ల వేంకటేశ్వర శర్మ, శ్రీ ముదుంబ రామానుజాచారి, శ్రీ దాగంటి భాస్కర లింగశాస్త్రి, శ్రీ యన్ చంద్రగిరి ప్రభృతులు డా. ఆచంట లక్ష్మీపతి ఆయుర్వేదానికి చేసిన సేవను ప్రస్తుతించి ఆయనకు జోహారులర్పించారు, అనంతరం సమావేశంలో డా. లక్ష్మీపతిమృతికి సంతాపము తెలుపుతూ సానుభూతి తీర్మానము చేయబడింది.

జగిత్యాలలో

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద సంఘానికి చెందిన జగిత్యాల శాఖ సభ్యులు ఈనెల 10న సమావేశమై డా ఆచంట లక్ష్మీపతి మృతికి విచారం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేశారు.

ఇండియా, సిలోన్ పాకిస్థాన్‌ల వ్యాపారం

ఐరోపా ఉమ్మడి మార్కెటు రాజ్యాలతో ప్రత్యేక ఒప్పందానికి ప్రతిపాదన

బ్రిస్సెల్స్ జూన్ 22

యూరోపు ఉమ్మడి మార్కెటు రాజ్యాలు 1936 వరకు బ్రిటన్‌తో ఆ రాజ్యాల వ్యాపార ప్రయోజనాల రక్షణకు ఒప్పందం చేసుకోవాలని ఉద్దేశిస్తున్నాయి.

ఇండియా, పాకిస్థాన్, సిలోన్ దేశాల అభివృద్ధి ప్రణాళికల ప్రాధాన్యత దృష్ట్యా వాని ఆర్థిక కార్యక్రమాలకై విదేశీమారకద్రవ్యం అవసరము కావున ఇట్టి ఒప్పందాలు చేసుకొని వర్తియోజనాల శాపాడ వచ్చునని తలచబడుతున్నది. ఈ ప్రతిపాదనను బ్రిటన్ కామన్వెల్త్ మార్కెటు ఉన్నతోద్యోగులు పరిశీలించగలరు.

మార్కుల మెమోరాండాలు లేకుండానే దరఖాస్తుల స్వీకారం

మెమోరాండాల సమర్పణకు జూన్ 30 వరకు గడువు

హైద్రాబాద్, జూన్ 22

మార్కుల మెమోరాండాలు విద్యార్థులకు అందజేయడం నేటినుండే ప్రారంభమయింది. కాబట్టి ప్రస్తుతం మార్కుల మెమోరాండాలు లేకుండానే దరఖాస్తులు తీసుకొని జూన్ 30 లోగా మెమోరాండాల్ని విద్యార్థులు ఇచ్చేట్లు నిబంధించాల్సిందిగా యూనివర్సిటీకి హెచ్.ఎస్.సి. బోర్డు సూచించింది- జూన్ 28 వి.యు.సి. అడ్మిషన్‌లకు ఆఖరుతేది. ఆయా కళాశాలలకు తదనుగుణంగా వి.యు.సి. అడ్మిషన్‌ల కమిటీ ఆదేశించింది

మహిళా విద్యార్థినులు తమ దరఖాస్తుల్ని కాము అడ్మిషన్‌కోరే కళాశాలల ప్రాధాన్యక్రమాన్ని పేర్కొంటూ సుల్తాన్‌బజారులోని ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అందజేయాలని కూడా ప్రకటించబడింది.

మెట్‌పల్లి పంచాయతీ సమితి

అధ్యక్షులుగా శ్రీ ఎన్. మురళీధర రావు ఎన్నిక

మెట్‌పల్లి, జూన్ 22

మెట్‌పల్లి పంచాయతీసమితి అధ్యక్షుడుగా శ్రీ ఎన్. మురళీధర రావు (సర్‌పంచ్ పైడిమడుగు) అత్యధిక మెజారిటీతో యెన్నుకోబడినారు. ఇంతకుపూర్వం సమితి అధ్యక్షులుగా ఉన్న శ్రీ విజయ రంగారావు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందున ఈస్థానము ఖాళీఉన్న సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ మురళీధర రావుకు 26 ఓట్లు, ప్రతిపక్షాధ్రి శ్రీ ఎం. రాజేశ్వరరెడ్డికి 11 ఓట్లు వచ్చాయి.

పాట్నాపై మిడుతల దండు దాడి

బిహార్ రాష్ట్రములోని ఇతర జిల్లాలకు గూడా మిడుతల ప్రమాదం

పాట్నా, జూన్ 22

పెద్ద మిడుతలదండు ఒకటి నిన్న ఉదయము పాట్నాపై వ్రాలింది. ఇక్కడి రోడ్లు మరియు ఇండ్లపై ఎక్కడ చూచినా మిడుతలే కాన్పించాయి. ఉన్నపచ్చిక బయళ్ళను చెట్ల ఆకులను పూర్తిగా కొరికి వేశాయి. పాట్నా, గయా రోడ్డు ప్రాంతర్ రోడ్డు తదితర రహదారులలో లక్షల సంఖ్యలో ఇవి కాన్పించినవి అరగంటసేపు వీధులలో రాకపోకలు స్థంభించినవి.

ఈ మిడుతలదండు మొత్తము మూడు వరుసలలో ఎగురుతూ వస్తున్నవి. రెండువరుసలు భూమికి చాలా ఎత్తుగా ఎగిరి వెళ్ళిపోగా మిగతావి పొలాలు తోటలు తదితర స్థలాలకప్పివేసి సర్వాన్ని తిన్నవి. ఒక్క చెట్టుకు గూడా ఆకులులేవు ఈమిడుతలు గయ పాటాబాద్‌ల మీదుగా వెళ్ళగలవని భావింపబడుతున్నది. ఈ రెండు జిల్లాల కలక్టర్లకు జిల్లా మేజిస్ట్రేటు తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా సమాచారము పంపారు.

పాట్నాపై వ్రాలిన ఈ మిడుతల దండు రెండుగా చీలి ఒకటి గంగా నదిని దాటి వెళ్ళగా మిగతాది పశ్చిమాభి ముఖంగా వెళ్ళినది. ముజఫర్‌పూర్ సరన్ మోతిహారి కలక్టర్లను ఈ మిడుతలదండ్ల సమాచారము తెలుపబడింది

ప్రధానమైన ఆహార పంటలకోతలు ఈవరకే పూర్తిఅయినందున వీనివల్ల పంటలకు ఎక్కువ నష్టము ఉండదనే తలచబడుతున్నది కూరగాయల పంటలకు మాత్రము తప్పక నష్టం కలుగుతుంది

జాతీయ స్థాలరుషిప్పులు

ఆంధ్రప్రదేశ్‌కు 168 కేటాయింపు

హైద్రాబాద్, జూన్ 22

జాతీయ స్కాలరు షిప్పుల పథకం క్రింద భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉన్నత విద్య చదువుకొన్న మేధావంతులైన పేద విద్యార్థులకు ఇవ్వడానికి 168 స్కాలరు షిప్పులను కేటాయిస్తారు. క్రిందటి సంవత్సరం మాదిరిగానే ఈక్రింద పేర్కొన్న వివిధ పరీక్షా సంస్థలకు వివిధ విద్యా దళంలో ఇవ్వడానికి ప్రత్యేకించ బడ్డాయి

స్కూలు ఫైనలు పరీక్ష ప్యాసైన వారికి: 1. హైయ్యర్ సెకండరీ ఆంధ్ర (మల్టీపర్పస్) 4, 2. హైయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) తెలంగాణా 10, 3. హైయ్యర్ సెకండరీ(తెలంగాణా) 20, 4. ఎస్. యస్. ఎల్. సి. పబ్లికు పరీక్ష 77, 5. మెట్రిక్యులేషను 3, 6. ఆంగ్లో-ఇండియన్ సెకండరీ స్కూలు పబ్లిక్ ఎగ్జామినేషన్ 2 మొత్తము 116.

ఇంటర్మీడియేటు, పి. యు. సి. ప్రిప్రొఫెషనల్ లేక అందుకు సమానమైన అంతిమ విశ్వవిద్యాలయ పరీక్ష ప్యాసైన వారికి: ఆంధ్ర విశ్వవిద్యాలయం 1. పి. యు. సి. 16, 2. ప్రిప్రొఫెషనల్ 3. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం: 1. పి. యు. సి. 1, 2. ప్రిప్రొఫెషనల్ 3. ఉస్మానియా విశ్వవిద్యాలయం: 1. పి. యు. సి 3, 2. ప్రిప్రొఫెషనల్ 4, 3. ప్రిమెడికల్ 1 మొత్తము 31.

బి- ఏ-, బి- యస్సి. బి- కాం, బి- ఏ- (అగ్రికల్చర్) ప్యాసు, ఆనర్సు కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి: 1 ఆంధ్ర విశ్వవిద్యాలయం 1. బి- ఏ- మొదలైనవి (ప్యాసు) 9, 2 బి- ఏ- ఆనర్సు 3, 2. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బి- ఏ- మొదలైనవి (ప్యాసు) 2, 3. ఉస్మానియా విశ్వవిద్యాలయం బి- ఏ- మొదలైనవి (ప్యాసు) 2 మొత్తము 16.

నేడు కూడా మండలి సమావేశం

న్యూయార్క్, జూన్ 22

భద్రతా మండలి కాశ్మీర్ సమస్యపై నేడు భారత కాలమానంప్రకారం 01-06 గంటలకు సమావేశమైంది, యు. ఎన్. ప్రతినిధి కోర్కెపై తిరిగి మండలిశనివారం01-30(ఐ ఎస్ టి)కు సమావేశం కాగలదు.

కోమటిపల్లిలో అగ్నిప్రమాదం

వేన 20 వేలు నష్టం

(మా.వి)

హుజూరాబాదు, జూన్ 22

హుజూరాబాదుకు 15 మైళ్ళదూరమునగల కోమటిపల్లి అను కుగ్రామములో 15 వ తేదీ మధ్యాహ్నము అగ్నిప్రమాదము సంభవించి 18 ఇళ్లు ఆహుతి అయినవి. ధాన్యం, డబ్బు, వస్త్రములు మొదలగునవన్నీ కలిసి మొత్తం 20 వేల రూపాయలకు అధికముగాగల ఆస్తి నష్టమయినట్లు ఇక్కడికి తెలియవచ్చింది.

రాకపోకలు

దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ మతి టి.యస్. సదాలక్ష్మి జూన్ 22 వ తేదీ ఉదయం 8 గంటలకు గుంటూరులో బయలుదేరి కావలి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు వెళ్లారు. వారు 26 వ తేదీ రాత్రి 8 గంటలకు హైద్రాబాద్ తిరిగి వస్తారు.

భారతప్రభుత్వ ఆరోగ్యఉపమంత్రి డా॥ డి యస్. రాజ జూన్ 22 వ తేదీ ఉదయం 9-25 గంటలకు న్యూఢిల్లీ నుంచి హైద్రాబాదుకు విమానములో వచ్చారు. వీరు జూన్ 28 వ తేదిరాత్రి 10-50 గంటలకు హైదరాబాదు-వారా ఎక్స్‌ప్రెస్‌లో రాజమండ్రికి బయలుదేరి వెళ్తారు.

నటరాజంరామకృష్ణబృంద భరత నాట్యము

మహబూబునగరం, జూన్ 22

ప్రభుత్వ సేల్‌టాక్సు శాఖా వారి ఆధ్వర్యమున ఈనెల 16వ తేదీ స్థానిక రాధాకృష్ణటాకీసులో నటరాజరామకృష్ణగారి బృందమునే భరతనాట్యము గావించబడినది. ఈ నాట్యములో వెంకటేశ్వర మహాత్మ్యము అను కథను నాట్యభంగిమలో రామకృష్ణగారు అతి సమర్థవంతముగా ప్రదర్శించి ప్రేక్షకలోకాన్ని ఆనంద పరిచారు. ప్రప్రథమంగా జరిగిన భరత నాట్య ప్రదర్శనము పట్టణ ప్రజలను ఎంతో ఆకర్షించినది.

భారతదేశంలో జెకోస్లోవాకియా రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 22

డాక్టర్ ఇవాన్ రోహార్ ఇల్కిన్ భారతదేశములో జెకోస్లావాకియా రాయబారిగా నియమితులయ్యారు.

ప్రకటన

చేర్యాలనివాసి చంద మల్లయ్య కుమారుడు చంద వెంకటయ్య ఇందుమూలముగా ప్రజలకు తెలియవరచటమేమనగా నాకు నా తండ్రికి మధ్య అభిప్రాయ భేదాలు వచ్చుటవలన తన ఆస్తిని అమ్మదలచినాడు కాబట్టి అట్టి ఆస్తిని నా అనుమతి లేనిది ఎవరు కొనకూడదు కొన్నచో నేను కోర్టుద్వారా చేయబోవు చర్యకు వారే బాధ్యులు కాగలరు.

ఇట్లు

చంద మల్లయ్య దత్తపుత్రుడు

చంద వెంకటయ్య, చేర్యాల.

వేలం అమ్మకంలో

సవరణ

జూన్ 18 తేదీ పత్రికలో ప్రచురించిన రైల్వే వేలం అమ్మకము, సికింద్రాబాద్ మెట్టుగూడలోని జనరల్ స్టోర్స్ డిపోవద్ద జూన్ 25 మరియు 26 తేదీలు ఉ॥ 10-30 గం. జరుపబడును.

శంకర్ రాంచంద్ర అండ్ బ్రదర్స్

128 ఎమ్. జి. రోడ్, పూనా-1.

త్వరగా పని తెములేటందుకు

I.O.B.కి రండి

ఏ రకం అకౌంటు అయినాసరే. సేవింగ్సు, కరెంటు అకౌంటు, రెకరింగు డిపాజిటు, లేక ఫిక్సెడు డిపాజిటు – ఐ. ఒ. బి. లో వెంటనే మీ పని ముగించుకోవచ్చు.

ది ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : 181 మౌంట్ రోడ్, మద్రాసు-2

25

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్

బేగంపేట.

బాగా నడచుచున్న స్థితిలోగల ఒక 1948 మోడల్ "ఫోర్డులారీ" మరియు ఒక 1950 "ఫోర్డ్‌సన్ డెలివరీ వ్యాన్"ల అమ్మకమునకు తేది 18-7-1962 మధ్యాహ్నం 3 గం॥లలోపు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు దరఖాస్తులు మా యొక్క సీనియర్ అకౌంట్స్ ఆఫీసరు బేగంపేటవద్ద రు. 2/- (వాపసు ఇవ్వబడవు) చెల్లించి ఆఫీసు పనిచేయు దినములలో ఉ॥ 10 గం॥లనుండి సా॥ 3 గం॥ల మధ్యన పొందవచ్చును.

వాహనములను మా బేగంపేట ఆవరణలో తనిఖీ చేసుకోవచ్చును.

ఇతర వివరములకై సంప్రదించండి:-

సీనియర్ స్టోర్స్ ఆఫీసర్, కార్యాలయం,

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ బేగంపేట.

4 వ సంయుక్త వారం

నిటీ పిక్చర్స్:

వహ్వా క్యా బాత్ హై

కా॥ మిమ్మికపూర్, బీనారాయ్, నిషి, కె. ఎన్. సింగ్,

నిర్మాత & దర్శకుడు హరీవాలియా — సంగీతం: రోషన్

ప్యాలెస్- హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

లక్ష్మి- గుల్బర్గా. —రూపం పిక్చర్స్ విడుదల

6 వ మహత్తర వారం

శ్రావ్యమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి-ఔర్-రాస్తా

కా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

బసంత్ — ప్యారడైజ్

హైద్రాబాద్ ఫోన్: 34472 — సికింద్రాబాద్ ఫోన్: 72964

ఆటలు: 3-15, 6-15, 9-30.

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రతిమాటా పటుత్వంతో హత్తుకుంటూ;
ప్రతిపాటా పదుగురూ పాడుకుంటున్నారు!

రచన, నటన, భాణి, సంగీతం - అన్నీ తగుపాళ్ళలో అమరిన ఉత్తమ చిత్రం.



సాగర్ (హైద్రాబాద్)

అజంతా (సికింద్రాబాద్)

శని, ఆదివారాలు రోజూ 4 ఆటలు ఉ॥ 11 సా॥ 3-30, 6-00, 9-30 గం.

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

— మరియూ —

లక్ష్మి - వరంగల్ — ప్రభాత్ - ఖమ్మంమెట్టు

దర్శకుడు: జి. రామినీడు. — సంగీతం: అశ్వత్థామ — నిర్మాణం: జయదేవ్.

నటవర్గం:- నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి.

హిందీశాఖ:- "మి నూ ముంతాజ్" నృత్యాలు.

అడ్వాన్సు బుకింగ్ అజంతా టాకీసులో మాత్రమే ఆటల సమయములో ఇవ్వగలరు

—వా డీ రి లీ జ్.

నేపాల్‌పై దురాక్రమణ ఇండియా పైదురాక్రమణే

లోకసభలో ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 22

నేపాల్ పై ఎట్టి దురాక్రమణ జరిగినా, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా భారతదేశంపై దురాక్రమణగానే మనం భావించగలమని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో పునరుద్ఘాటించారు.

ఐతే అట్టి పరిస్థితిలో ఏం చేయాలో నిర్ణయించుకోవలసింది నేపాలేనని నేపాల్ ప్రభుత్వ అభిమతానికి వ్యతిరేకంగా మనం ఏమీ చేయలేమని శ్రీ నెహ్రూ అన్నారు.

18వ సంయుక్త వారం

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, పావిత్రి, యస్. వి. రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి.

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు:

ఆదుర్తి సుబ్బారావు,

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30.

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

6వ మహత్తర వారం

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)



తా: ఎన్. టి. రామారావు, పావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం:

కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు:

వాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్ - హైదరాబాద్

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2.45, 6.15, 9.30.

ప్రభాత్ టాకీస్ లో

హెచ్చు తరగతి అడ్వాన్సు బుకింగ్.

8వ వారం:

రామా వరంగల్ — మోహన్ నిజామాబాద్

—విజయ విడుదల.

4వ సంయుక్త వారం

దేవీ ఫిల్మ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

తా: ఎన్. టి. రామారావు, పావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం:

కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు:

దీపక్ మహల్

హైదరాబాద్

చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6.00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

విశాఖపట్నం పరిస్థితులు

శ్రీ యం. వి. రమణమూర్తి ప్రభృతుల ప్రకటన

విశాఖపట్నం, జూన్ 22

విశాఖపట్నం పరిస్థితులను పేర్కొంటూ శ్రీయుతులు యం. వి. రమణమూర్తి, సంగం రాము ప్రభృతులు సంయుక్తంగా చేసిన ప్రకటనలో రెండు ముఖ్య పరిశ్రమలు వున్న విశాఖపట్నం ఒక మురికికూపంగా రూపొందిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు- ప్రకటనలో యీ క్రింది వివరాలు పొందుపరచబడ్డాయి-

విశాఖపట్నం పురవీధులలో చాల భాగం సువిశాలముగా వున్నా అవి కళ్ళలదట్టో మునిగి తేలుతున్నాయి- రాష్ట్రమునకు యీ నగరం ఎంతో ముఖ్యమైనదిగా యేనాడో గుర్తించబడినది- ఇక్కడి ప్రకృతి సౌందర్యం వర్ణనాతీతం చుట్టూ ఎత్తయినకొండలు, ప్రక్కనే సుందరమైన సముద్రము వున్నవి- అన్ని హంగులువున్నా సరియైన పోషణ లేక నిరాధార దైన్య స్థితిలో తలమునక లేస్తున్నదీ పట్టణమీనాడు-

సముద్రపు తీరాన్ని పరిశీలిస్తే అది ఒక మురికికూపంగా చూచేవారికి కనపడుతున్నది-ఆంధ్రవిశ్వవిద్యాలయపు భవనాలు గల్బీలాల కంపుతో వుంటాయని అక్కడి విద్యార్థులు వ్యాఖ్యానించటంకద్దు- ఈ పరిస్థితులను గమనించినమీదట పురపాలక సంఘమనేది యిక్కడవున్నదా లేదా అనే అనుమానం కలుగకమానటం లేదు- దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మంత్రివర్గాలు మారినా విశాఖపట్నం పరిస్థితిలో మార్పుయేమీరాలేదు.

విశాఖపట్నంలో తాండవిస్తున్న మురికి వాతావరణాన్ని తొలగించుటకు రాష్ట్రప్రభుత్వం యిక నైనా తగు కృషిచేసి ఒక సుందర నగరంగా రూపొందించే బృహత్తర ప్రణాళికను (మాస్టర్ ప్లాన్) రూపొందింపచేసి దాని నమలు పర్చాలని మా విజ్ఞప్తి-

కలరావల్ల 50 మంది మృతి

బెల్గాం, జూన్ 22

బెల్గాం జిల్లాలో కలరావల్ల గత వారం 50 మంది చనిపోయారు. మొత్తం 195 మందికి కలరా వ్యాధి తగిలింది. ఒక్క పారన్‌గడ్ తాలూకాలోనే 90 మందికి ఈ వ్యాధిసోకి 82 మంది చనిపోయారు.

సంగారెడ్డిలో హైద్రాబాదు కోపరేటివ్ ప్రెస్ శాఖ

శ్రీ మాధవరావు అన్వారీచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూన్ 22

సంగారెడ్డిలోని హైదరాబాదు సహకార (వింటింగు) ప్రెస్ శాఖకు శ్రీ మాధవరావు అన్వారీ యీ నెల 20న ప్రారంభోత్సవము జేశారు. ఈ కార్యక్రమానికి హాజరయిన జిల్లాలోని సహకారోద్యమ ప్రముఖులలో సదాశివపేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె- రామరెడ్డి, సంగారెడ్డి కోపరేటివు మార్కెటింగు సొసైటి అధ్యక్షులు శ్రీ ఆర్. రామకృష్ణారెడ్డి, సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ యువరాజ్ సింగ్, కోపరేటివు సెంట్రల్ స్పిన్నింగు సొసైటి జనరల్ మేనేజరు శ్రీ కె. తోగయ్య సంగారెడ్డి కోపరేటివు సెంట్రల్ బ్యాంకుకు చెందిన శ్రీ ఎస్- సత్యనారాయణ కలరు. ప్రెస్ ప్రారంభోత్సవానంతరము ఆహూతులకు సంగారెడ్డి కోపరేటివు సెంట్రల్ బ్యాంకులో అల్పాహార విందు యేర్పాటు చేయబడినది.

హైకోర్టు సిబ్బంది సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, జూన్ 22

హైకోర్టు (గవర్నమెంటు) ప్రెస్ సిబ్బంది సంఘ సర్వసభ్య వార్షిక సమావేశము యీ నెల 16 న జరిగింది. సమావేశములో యీ సంఘాన్ని రాష్ట్రప్రభుత్వప్రెస్ సంఘములో విలీనము చేయుటకు సభ్యులు నిశ్చయించారు. సంస్థ నూతన కార్యవర్గానికి యీ క్రింది వారు యెన్నికయినారు. అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె-ఎల్- మహేందర్, వి- వీరయ్య, కార్యదర్శి శ్రీ కె-వి రంగయ్య, కోశాధికారి శ్రీ యం- పాపన్- శర్మ మరో 7గురు సభ్యులుగా యెన్నికయినారు.

ఇండియాలోని పూర్వ ఫ్రెంచి లంకలు

ప్యారిస్, జూన్ 22

భారతదేశములోని ఫ్రెంచి స్థావరాల వదలుకుంటూ పూర్వము తేసుకున్న ఒప్పందాన్ని ధృవపరచేందుకు అధికారమిచ్చే రిపోర్టును ఫ్రెంచి జాతీయశాసనసభ విదేశవ్యవహారాల కమిషన్ నిన్న ఆమోదించింది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

జంట నగరాలలో సారాయి వాడకం

ఈ యేడాది పెరిగిందని అబ్కారీ శాఖ మంత్రి అసెంబ్లీలో వెల్లడి

హైద్రాబాద్, జూన్ 22

గత మార్చి 29న ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాలనుంచి నిర్మల్ కు వెళ్ళుతున్న పోలీసు జీప్ ప్రమాదానికి గురి అయిన మాట వాస్తవమేనని నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో ప్రస్తుతము హోంశాఖను చూస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ పి- రాజగోపాల్ నాయుడుకు తెలియచేశారు- ప్రమాదములో జీప్‌కు స్వల్పముగా నష్టము వాటిల్లిందని గాయాలవల్ల డ్రైవరు మృతి చెందాడని ప్రమాదము జరగటానికగల కారణము ఒక పైరుకు పంచరు పడ్డందున జీప్ కంట్రోల్ తప్పి బోల్తాపడ్డదని ముఖ్యమంత్రి వివరించారు- ఈ అంశముపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు ఆయన ఇచ్చిన జవాబులో జీప్ ప్రమాదంవల్ల మృతి చెందిన వాని సంబంధీకులకు (కుటుంబానికి) రూల్ ప్రకారము మామూలు పరిహారం చెల్లించబడు తుందన్నారు-

కేంద్ర పోలీసుశాఖకు చెందినవారు ఎవరూ యీ రాష్ట్రంలో లేరని ఆకారణాన రాష్ట్రప్రభుత్వం వారికి జీతాలు చెల్లించాలన్న ప్రశ్న ఉత్పన్నం కావడానికి అవకాశము లేదని అదేవిధముగా ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

వరంగల్ జిల్లా జనగామ తాలూకాలోని యేడు నూతుల గ్రామములో గత ఫిబ్రవరి 25న జరిగిన పోలీసు కాల్పులలో ఇద్దరు మృతి చెందారని యీ కాల్పులను జరిపినది సబ్ ఇన్‌స్పెక్టరు కాదని ఒక పోలీసు కానిస్టేబిల్ అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ కె- రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు ఇచ్చిన జవాబులో పేర్కొన్నారు- ఈ (పోలీసు) కాల్పులు జరగటానికిగల కారణాలను వివరిస్తూ గ్రామములోని ఒకనిని అక్కడి ఇన్‌చార్జి సబ్ ఇన్‌స్పెక్టరు హింసించినందున కొందరు గ్రామస్తులు కర్రలతో పోలీసు సిబ్బంది పైకి దొమ్మిగా వచ్చారన్నారు- ఈ గుంపు రాకవల్ల పరిస్థితులు విషమించి పోలీసులకు ప్రాణహాని కలుగ గలదన్న దేశముతో గుంపును చెదరకొట్టుటకు ఒక పోలీసుకానిస్టేబిల్ కాల్పులు జరిపాడని తెలియచేస్తూ అక్కడి ఇన్‌స్పెక్టరుపై క్రమశిక్షణ చర్య తీసుకోబడుతోందన్నారు.

కాంపోజర్ల జీతాల స్కేళ్ళ సవరణ అంశాన్ని పరిశీలించుటకు ఒకపరిశీలక సంఘాన్ని రాష్ట్రప్రభుత్వము నియమించిందని ఆ సంఘ మింకా తన నివేదికను ప్రభుత్వానికి అందచేయలేదని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ వైశివరామప్రసాద్ అసెంబ్లీలో నిన్నటి రోజు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆమోదించబడ్డ రూ 50 లక్షలు మూలధనంతో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం నెలకొల్పిందని యీ సంస్థ తరపున పరిశోధన కార్యక్రమం ప్రారంభం కాలేదని ముఖ్యమంత్రి శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు- ప్రస్తుతమీసంస్థ గాంధీ ముడియినుము నిల్వలు గురించి కృషిచేస్తున్నదని ఆయన వివరించారు- జంట నగరాల కొరకు రూ 46.27 లక్షలు విలువగల మురికివాడల నిర్మూలన పథకం రూపొందించబడిందని, 1961-62 లో దీనికొరకు రూ 78 వేలు వెచ్చించబడ్డాయని రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య శ్రీ గున్నయ్య అడిగిన ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు- వారాయణ్ ఖేడ్ మున్సిపల్ కమిటి సైర్మెన్ మున్సిపల్ నిధులనుంచి 24 వేలు దుర్వినియోగం చేసినందుకు ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోబడ్డాయని మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ రామచంద్రరావు దేశపాండే (ప్రశ్న)కు జవాబు చెప్పారు.

1960-61, 1961-62 లో 286, 202 (లిక్కర్) సారాయి వర్క్షాపులు రాష్ట్రంలో యివ్వబడ్డాయని రాష్ట్ర అబ్కారీ శాఖమంత్రి శ్రీ ఎం- అర్- అప్పారావు శ్రీ విశ్వేశ్వరరావుకు తెలియజేశారు- హైద్రాబాదు సికింద్రాబాదు నగరాలలో ఈ యేడాది లిక్కర్ (సారాయి) వాడకం పెరిగిందని, దీనికి ప్రజలలో కొనుగోలు శక్తి పెరగటమే కారణమని ఆయన చెప్పారు- తెలంగాణా యస్. జి. టి. లకు ప్రభుత్వ యిండ్ల కేటాయింపు గురించి 1961 సెప్టెంబరు 8 న ప్రభుత్వము ఒక ఉత్తర్వు (ఆర్డరు) జారీ చేసిందని ఆ ఆర్డర్ అలాట్‌మెంట్ కంట్రోలర్ వొక్కనికే వర్తించిందని సమాచారం శాఖమంత్రి శ్రీ పి- వి- నరసింహారావు శ్రీమతి కమలాదేవికి తెలిపారు- ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగులకు 176, సూపరింటెండెంట్లకు 788 గుమాస్తాలకు ప్రభుత్వయిండ్లు కేటాయించబడ్డాయని, తక్కువ ఆదాయ వర్గాలకు, పారిశ్రామిక కార్మికులకు నిర్మించిన యిండ్లలో ఆంధ్ర ఉద్యోగులకు 672 (సింగిల్ రూమ్ టెనెమెంట్సు) (286 డబుల్ రూమ్) 120 (త్రీ రూమ్ టెనెమెంట్) కేటాయించబడ్డాయని తెలంగాణాకు చెందిన ఉద్యోగులకు పై పేర్కొన్న వర్గాల యిండ్లలో 51, 29, 8 శాతంలో యివ్వటం జరిగిందని సమాచారమంత్రి వివరించారు- కంబైండ్ సివియారిటీలిస్టు ప్రకారం ప్రభుత్వ యిండ్ల కేటాయింపు జరుగుతోందని తెలంగాణా ఉద్యోగులకు యిండ్లను కేటాయించటంలో అలక్ష్యమేమీ జరగటం లేదని, యీ కారణాన వారికి ప్రత్యేకోటాను ప్రత్యేకించ వలసిన అవసరమే కల్పడదని ఆయన తెలియచేస్తూ ఆంధ్రప్రాంతపు ఉద్యోగులు కర్నూలు, తదితర ప్రాంతాల నుంచి యిక్కడికి రావటంవల్ల వారికి ప్రయోజనం కల్పించబడినదని, హైద్రాబాదు ఉద్యోగులలో చాల మంది 1956 నవంబర్ 1 వ తేదీ వాటికి యీ నగరంలోనే నివసిస్తున్నారని పేర్కొన్నారు.

ఆశ్రయకేంద్రాలు శిక్షణాలయాలు

రాష్ట్రప్రభుత్వం అమలుజరిపే సాంఘిక సంక్షేమ పథకాలు

నిజామాబాద్, జూన్ 22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము "సాంఘిక, వైతిక, రక్షణ పథశాలను అమలు జరుపుచున్నది. ఈ పథశాలా సాంఘిక సంక్షేమ డైరక్టరు అమలు జరుపుతారు- ఈ పథకము ప్రకారము నెల్లూరు, హైదరాబాదు, నిజామాబాదు, విశాఖపట్నము, కర్నూలు, మహబూబ్‌నగర్, సదాశివపేట (మెదకు జిల్లా)లలో ఆశ్రయ కేంద్రాలను వరంగలు, గుంటూరులలో శిక్షణాలయములను నెలకొల్పినారు.

ఆశ్రయ కేంద్రాలలో చేర్చుకొనబడు వారికి ఉచితముగా భోజనము, వస్త్ర తదితర సదుపాయములు చేయబడును-

ఆశ్రయ కేంద్రాలలో చేరినవారిని అక్కడ మూడు నెలలు వుంచి వారు అక్కడ వారికి నచ్చిన పని చేయుటకు బట్టలు నేయుట మొదలగు చిన్న వృత్తులను నేర్పెదరు వారి సాంఘిక, వైతిక పునరావాసానికై ఆశ్రయ కేంద్రాల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొనెదరు కేంద్రాలలో వారుమూడు నెలలలోపల పునరావాస అర్హత పొందనిపక్షంలో వారిని ఆ కేంద్రానికి సంబంధించిన శిక్షణాలయానికి మారుస్తారు- ఈ శిక్షణాలయాలలో బట్టలు కుట్టడము ఫ్రేము వస్తువులు (బుర్జీలు) ఉత్పత్తితో పాటు వాటి శిక్షణ కేంద్రాలు ఉంటాయి- ఈశిక్షణాలయాలలో వారికి పై పనులలో శిక్షణ గడువుతీరాక శిక్షణ విజయవంతముగా పూర్తి చేసిన వారికి ఆయా నామగ్రిని పుచితముగా యిస్తారు- ఉదాహరణకు బట్టలు కుట్టుటములో ఉత్తీర్ణులయిన యెడల కుట్టుమిషను యిస్తారు- పైన తెలిపిన పనులలో కాక వివిధ రంగాలకు చెందిన వర్క్‌షాపులలో కూడా శిక్షణ నిస్తారు-

ఈ ఆశ్రయ కేంద్రాలను, శిక్షణాలయాలను ప్రభుత్వము నియమించిన మేనేజింగు కమిటీ నిర్వహిస్తుంది- ఈ కమిటీలలో మూడింట రెండు వంతులసభ్యులు పదవీధికారులు మూడింట ఒక వంతు సభ్యులు అధికారులు వుంటారు-

ఈ ఆశ్రయ కేంద్రాలలో యీ దిగువ చూపిన రకముల వారు చేర్చుకొనబడుదురు-

1) కైళ్ళు, ధృతీకరణ పాఠశాలలు, బోర్స్టిన్ పాఠశాలలు సర్టిఫైడ్ స్కూల్స్ మొదలగు కరక్షనల్ సంస్థలనుండి విడుదల చేయబడినారు. మరియు అనాధ శరణాలయములు, చిత్తశాలయములు, గవర్నమెంటు హాస్టల్స్ మరియు ఇతర తత్సంబంధమయిన సంస్థలనుండి విడుదల కాబడిన వారు- ఈ దిగువ చూపినరకముల వారు చేర్చుకొనబడుదురు-

1) తల్లితండ్రులు లేనివారు-

2) వికలాంగులు-

3) బాల్యనేరస్థులు-

4) అనాధులు-

5) విడుకులు-

వయస్సుతో నిమిత్తము లేకుండా యేకులము వారయినను చేర్చుకొనబడెదరు-

ఆశ్రయ కేంద్రములో ప్రవేశించదలచిన వారు సూపరింటెండెంటు గారితో సంప్రదించి అన్ని విషయములు తెలిసికొన వచ్చును-



హైదరాబాదు-ఎ

24 జూన్ ఆదివారం

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 అమరవాణి, 7-45 అహ్మద్ జాన్ తిరక్వా: తబ్లా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్పుటూన్స్, 8-35 సుబద్ధ సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బచ్చోంకేలియే. 9-30 శాస్త్రీయ సంగీతం, 10-00 హిందూస్థానీ సంగీత కచేరీ, 11-00 వర్తమాన సమాప్తి.

మ: 12-30 చిత్రీజగత్, 1-00 రంగవల్లి, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 జాటసారి రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం, 4-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక వర్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగర వాణి, 7-00 తె-వా, 7-15 మెహఫిల్-ఇ-షేర్, 7-30 వాద్యబృందము, 8-00 చిత్రసీమ, 8-30 ఎస్.ఎన్. రతన్ జంకర్: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ మండి రిలే, 9-45 హిందూస్థానీ సంగీత సభ మానిక్ వర్మ: గాత్రం, డి.ఎమ్. టాగూర్: తరిక్ వీణ (ఆహూతుల నమక్షమున), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవరె, 8-30 వి. అంకయ్య, పేరి సుబ్బారావు: వయొలిన్, వి.ఎస్ లక్ష్మీనారాయణన్ మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వరె 2-10 శాస్త్రీయ సంగీతము, 2-20 హైదరాబాద ఎ వరె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వరె, 9-15 రాగలక్షణం: చక్రవాకం-వింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-30 హైద్రాబాద్ ఎ వరె, 11-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైద్రాబాదునుండి రిలే) 7-45 జ్యాగరాజ కృతి సమాన్యయము: ఎస్. పినాకపాణి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాలబాలెల్లి- పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 వాగర్ కోయిల్ హరిహరన్, 1-00 ఎం డి. ఇలియాస్ ఖాన్: సితార్, అహ్మదుజాన్: తిరక్వా తబ్లా, 1-30 గీతమంజరి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 హైద్రాబాద్ వరె, 4-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానికవర్తకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత, 8-00 నుండరంపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్, డి. పాండురంగరాజు: వయొలిన్, డి. రామమోహన్ రావు: మృదంగం, 9-00 అం-వా, 9-15 వి. సరళ, 9-30 ఢిల్లి నుండి రిలే, 9-45 నృత్య సంగీతము, 10-00 వాగర్ కోయిల్. హరిహరన్, 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

తంతి తపాలశాఖ కార్యకలాపాలలో సురుకుదనం

పెంపొందించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 22

తంతి తపాలాశాఖ ఉద్యోగులు దేశ ఆర్థిక పారిశ్రామిక సత్వర పురోభివృద్ధి కృషిని దృష్టిలో పెట్టుకుని తమ కార్యకలాపాలను చురుకుగా నిర్వహించాలని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్సుశాఖమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ న్యూఢిల్లీలో తంతి తపాలమండలాలు, టెలిఫోను డిస్ట్రిక్టుల అధిపతుల అత్యవసర సమావేశంలో ఉద్బోధించారు. ప్రజలుచేసే ఫిర్యాదులకు, కోరేసమాచారానికి అత్యధిక ప్రాముఖ్యం యివ్వాలన్నారు- ఈ శాఖ ఉద్యోగులు తమ సిబ్బందితరుచు కలుసుకుంటూవుండాలని అందువల్ల సౌహార్దం, బృందభావం, సామర్థ్య పెంపొందగలవని పాఠశాలపు నిబంధనలు సమర్థవంతంగా పని చేయడానికి అడ్డువస్తే వాటిని సవరించవలసిన అవసరమున్నదని కూడ ఆయన అన్నారు-

జమియమిల్లియా, గురుకుల్ కాంగ్రి

విశ్వవిద్యాలయ ప్రతిపత్తి ఇవ్వబడుట

న్యూఢిల్లీ, జూన్ 22

ఢిల్లీలోని జమియా మిల్లియా ఇస్లామియా, హార్ద్వార్‌లోని గురుకుల కాంగ్రి విశ్వవిద్యాలయాలను విశ్వవిద్యాలయగ్రాంట్ల సంఘం సిఫార్సుపై 1956వ సంవత్సరాలవు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం చట్టానికి సంబంధించినంతవరకూ విశ్వవిద్యాలయాల ప్రతిపత్తిని స్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియజేసింది. ఆ ప్రకటనలో యింకా ఇలా ఉన్నది. ఈ పరిగణన మొదట్లో మూడు సంవత్సరాలవరకూ వుంటుంది- ఈ ప్రస్తుతానికి జమియా మిల్లియా విషయంలో బి- ఏ., బి- ఇ- డి. కి సమానమైన కోర్సులకు, రెండవదాని విషయంలో బి. ఏ, బి- యస్, సి., యం- ఏ., డిగ్రీ కోర్సులకు సమానమైన వాటికి యిస్తారు- ఆ తర్వాత వాటి కృషిని సమీక్షించి నిర్ణయం చేస్తారు-

జమియా మిల్లియా ఇస్లామియా తాలుక అలిగఢ్ ఇలో మహాత్మా గాంధీ మౌలానా ఆజాద్ లచే స్థాపించబడి 1925లో ఢిల్లీకి మార్చబడింది- రెండవ దానిని 1900వ సంవత్సరంలో శే. శే. ముస్లిం లీగ్ (స్వామి శ్రద్ధానంద్) స్థాపించారు. ఈ రెండూ జాతీయ విద్యా రంగంలో విశిష్టమైన కృషి చేస్తున్నాయి-

కొత్త "బ్లూబర్" మోటారుకారు

జూలై 14 న కాంప్‌బెల్ మొదటి సవారీ

లండన్, జూన్ 22

"బ్లూబర్డు" కెట్-కొత్త మోటారు కారులో వచ్చేసంవత్సరము ప్రారంభములో వేగంలో ప్రపంచమంతటిలోనూ కొత్తరికార్డును నెలకొల్పాలనిడొనాల్డ్ కాంప్‌బెల్ సంకల్పము జూలై 14వ తేదీన ఆ మోటారు కారులో గుడ్‌వుడ్ మోటారు రేసింగ్ సర్క్యూట్ లోడొనాల్డు కాంప్‌బెల్ మొదటి సారి ఆ కారులో ప్రయాణము చేస్తారు.

ఈ సాహసానికి 72 బ్రిటిష్ మోటారు కంపెనీలు అండగా నిలచినవి- 1955 డిసెంబరు నుంచీ ఇంతవరకూ ఆ కంపెనీలన్నీ కలసి పౌ 15,00,000లు పెచ్చించినవని అంచనా.

1930లో ఒక బ్లూబర్డు మోటారు [illegible] ప్లాట్సులో మొదటిసారి శ్రీ కాంప్‌బెల్ ఈ రికార్డు యంత్రం చేసినారు. ఆ మోటారుకారు వలెనే ఉంటుంది. ఈ రెండవ బ్లూబర్డు మోటారు కారు ఆస్ట్రేలియాలోని బర్‌నరస్సువద్ద ఈ రెండవ యత్నం చేస్తారు- శ్రీ కాంప్‌బెల్ చాలా నెమ్మదిగా పోయినా ఈ మోటారుకారు గంటకు 240 మైళ్ళు పోతుందట. ప్రయత్నములో పరిపరాలలో జరిగే పాటన్నింటినీ నమోదు చేయటానికి మోటారుకారులో 8 కెమేరాలున్నవి

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, జూన్ 22

బంగారం 10 గ్రాం	125-50
ఆర్నోక్ చిప్	126-75
నవరసు	96-00
వెండి (100)	218-00
వెండిచిల్లర	2-19

లమండలాలు, టెలిఫోను డిస్ట్రిక్టుల అధిపతుల అత్యవసర సమావేశంలో ఉద్బోధించారు. ప్రజలుచేసే ఫిర్యాదులకు, కోరేసమాచారానికి అత్యధిక ప్రాముఖ్యం యివ్వాలన్నారు- ఈ శాఖ ఉద్యోగులు తమ సిబ్బందితరుచు కలుసుకుంటూవుండాలని అందువల్ల సౌహార్దం, బృందభావం, సామర్థ్య పెంపొందగలవని పాఠశాలపు నిబంధనలు సమర్థవంతంగా పని చేయడానికి అడ్డువస్తే వాటిని సవరించవలసిన అవసరమున్నదని కూడ ఆయన అన్నారు-

దృగ్గణిత సిద్ధాంతం ప్రాచీనమతమే

శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి వివరణ

సికింద్రాబాద్, జూన్ 22

శ్రీ జ్యోతిర్వేద సంపత్ వారి ప్రథమోపన్యాసతి తమ సమావేశము ఇటీవల శ్రీ బి. మాధవశర్మ కృపామున జరుపబడెను. శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు (కాశీ పండితులు) అధ్యక్షతవహించిరి.

నృసింహగణకానంద మొదలగు స్వల్పాంతరముగ సూర్య సిద్ధాంతముతో సరిపడునట్లు సరిచేయబడిన కరణగ్రంథముల వాడాలు గాని పంచాంగరచన చేయువారిది ప్రాచీన సంప్రదాయమనీ పూర్వపద్ధతి అనీ వాడుకవచ్చినట్లును ఈ సంప్రదాయము శాలివాహనశకము 400నుండియే ప్రారంభింపబడినట్లును అందువలన గ్రహముల యొక్క నిజసంచార స్థితులను యీపద్ధతివారు ప్రత్యక్షముగ నిరూపింపజాలక యున్నట్లును అధ్యక్షులు పేర్కొన్నారు.

వాస్తవానికి సూర్యసిద్ధాంతములో గ్రహస్ఫుట ప్రారంభములో "తత్ర ధ్రుతి పరాన్నిత్యం యథాదృక్తుల్యతాంగ్రహాః ప్రయాతి తత్ప్రతి జ్యామిత స్ఫుటీకరణమాదరాత్" అని దృఢనకర్తలు వారికి దృష్టికి ప్రత్యక్షముగా గ్రహములు గోచరించునట్లు నిర్ణయము గణితమును ప్రతిపాదించియున్నారు. శ్రీ భాస్కరాచార్యులవారు కూడా తమ సిద్ధాంతశిరోమణిలో "స్యాత్పాత్యక్షతేన నభళ్ళరాణాం స్ఫుటక్రియా దృగ్గణితైక్యకృద్యా" అని దృష్టికి గణితమునకున్న పరత్వమును గలిగించునట్టి గణితమును నిరూపించియున్నారు. ఇందు గమనించదగినవిషయము 'దృక్తుల్యత' 'దృగ్గణితైక్య' పదములు ఏ కార్థమును నిరూపించునట్టివై యున్నవని శ్రీ పిడపర్తి వారు తెలిపారు. "భ్రమన్ గ్రహాస్సేవ్ ప్రతిమండలే నృభిః సయత్రకజ్ఞావలయే విలోక్యతే స్ఫుటాహితశాస్త్రస్థలోపపత్తయే ప్రకల్పితం తుంగమిహాద్యసూరిభిః" గ్రహాము తన ప్రతిమండలములో పరిభ్రమించుచుండ వరులచే కజ్ఞావలయములో యెచట చూడబడుచున్నాడో అట్టి దానినే స్ఫుటమని పండితులు నిరూపించియున్నారని శాస్త్రనిర్ణయము. ఇత్యాదివాక్యములతో దృగ్గణితమును పరమప్రమాణముగ పూర్వసిద్ధాంతవాదులందరును ధ్రువీకరించియున్నారనీ యీ దృగ్వాదమే ప్రాచీనమతమనీ పూర్వపద్ధతియనీ మధ్య కాలములో [illegible] లతో రచింపజేయుపద్ధతి పూర్వపద్ధతి కాదనీ శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి వివరించారు.

ఈ శాస్త్రవాదములను పర్యాలోచించినచో "బాణవృద్ధి రసక్షయ" మొదలగు వాదపద్ధతులు ధర్మశాస్త్రములలో నిషేధింపబడినవియు మధ్యకాలమున కరణగ్రంథసంప్రాప్తములు నవియు తెలియుచున్నవి. అట్టి వాక్యములు సిద్ధాంతశాస్త్రమును బాధింపనేరవనియు నిరూపించిరి.

శ్రీ బి. మాధవశర్మగారి కృతజ్ఞతలతో సభముగింపబడెను.

(ప్ర. వి.)

ప